

16లో...

## మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు తాగునీరు

**జడ్పీచైర్ పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్**


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 31, డిసెంబర్ 2022 16 పేజీలు




2 లో..

# సహకార బ్యాంకు ఉద్యోగులకు.. భద్రత

**చైర్మన్ల వేతనాలు పెంపు**

**దశాబ్దాల కల... నెరవేరిన వేళ**

**సహకార ఉద్యోగులకు తీపి కబురు**

**జీతాల పెంపుతో చైర్మన్ల హర్షం**

**చిట్యాల రూరల్, ప్రభాతవార్త:** దశాబ్దాల తరబడి తక్కువ జీతంతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, హెచ్ఆర్ పాలసీ, చైర్మన్లకు వేతనాలను పెంచుతూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 1 నుండి ఈ వేతనాలు అమలులోకి రానున్నాయి. 2009కు పూర్వం ఉత్తర్వులు 151 ప్రకారం ఉమ్మడి జిల్లాలో 111 మంది సీనియర్ సీఈవోలు, తరువాత నియమితులైన వారిలో పిఎసిఎస్‌లో 107 మంది సీఈవో లు, 110 మంది క్లర్కులు, 120 మంది స్టాఫ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు.



దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగ భద్రత కల్పించింది ప్రభుత్వం. 2009 నుండి 2019 మార్చి 30 వరకు నియమితులైన వారికి ఈ ప్రయోజనాలు అందేలా జీవో నెంబర్ 44 ఇచ్చింది. స్థానిక అవసరాల దృష్ట్యా గత పాలక వర్గాలు సిబ్బందిని నియమించుకున్నాయి. వారంతా స్టాఫ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు. ఇలా సుమారు 90 శాతం మంది ఆయా సంఘాల్లో ఉన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో వీరంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**448మందికిప్రయోజనం...**



2 లో..

## యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి సేవలో

# రాష్ట్రపతి





**యాదగిరిగుట్ట డిసెంబర్ 30, ప్రభాతవార్త**

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని శుక్రవారం భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఉదయం హైద్రాబాద్ బొల్లారం రాష్ట్రపతి నివాస గృహం నుండి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో 9.30 నిమిషాలకు హెలిపాడ్‌కు చేరుకున్నారు. వారితో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసైసౌందరరాజన్, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ వెంట రా గా యాదాద్రి కింద ఏర్పాటు చేసిన ప్రత్యేక హశ్రీలిపాడ్‌లో

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్





16లో...

## సామాన్యుని చేతిలో వజ్రాయుధం సహ చట్టం

**రాష్ట్ర సమాచార కమిషనర్ డాక్టర్ గుగులోతు శంకర్‌నాయక్**

## సహకార సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

16 లో...

పత్తిధర

# పతనం

**ఆందోళనలో రైతులు ఇళ్లలోనే నిల్వ**



**క్వింటా పత్తికి రూ. 10 వేలు ఇవ్వాలంటున్న రైతన్న**

**నడిగూడెం,ప్రభాతవార్త**

ఎండనకా, వాననకా ఆరుగాలం కష్టించి రైతులు పత్తి సాగు చేశారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఆశించిన దిగుబడి సాధించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. అదునులో పత్తి సాగు చేశారు. ముందుగా పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో ఆశించిన దిగుబడి రావడంతో పాటు మంచి ధర పలుకుతుందని ఆశించారు. అధిక వర్షాలకు పత్తి దిగుబడి తగ్గి ప్రస్తుతం ధర కూడా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

2లో...




# సహకార బ్యాంకు ఉద్యోగులకు భద్రత

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి జిల్లాలోని 97 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో సుమారు 448 మంది సిబ్బంది వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. ప్రభుత్వం తెచ్చిన జీవోతో ప్రస్తుతం తీసుకునే వేతనం కంటే ఒక్కొక్కరికి రూ. 5-15 వేల వరకు పెరిగే అవకాశాలున్నాయి. ఇప్పటి వరకు నామమాత్రపు పేస్కేళ్లు పొందుతున్నారు. జిల్లా సహకార అధికారి నుంచి అనుమతులు లేవు. పాత జీవోను చూపిస్తూ సంఘాల ఆదాయం నుండి వేతనం తీసుకుంటున్నారు. కొన్ని సంఘాల్లో అవినీతి, అక్రమాలకు ఇది కూడా ఒక కారణంగా భావించిన సర్కారు సిబ్బందిని బాధ్యులను చేయాలనే ఉద్దేశ్యంతో సహకార వ్యవస్థలో ఉద్యోగులను భాగస్వాములను చేస్తుంది. 2019, మార్చి 31 తరువాత నియమితులైన ఉద్యోగులు ఉమ్మడి జిల్లాలో 96 మందికి పైగా ఉన్నారు. డిసిసిబి అధికారులు సహకార సంఘాల్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు.

### పాలకవర్గాల నియామకాలు ఇక చెల్లవు...

ఇప్పటి వరకు ఏ పాలకవర్గం ఉంటే వారు స్థానికంగా సిబ్బంది కొరతను దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా నియమించుకునే వారు. ఇప్పుడు పనిచేస్తున్న 90 శాతం మంది ఇలాగే విధుల్లో చేరారు. ఇక మీదట అవకాశం లేదు. ఈ ఆనవాయితీకి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని అమలులోకి తెచ్చింది. పాలకవర్గంతో ప్రమేయం లేకుండా ప్రత్యేక బోర్డు ద్వారా మాత్రమే సిబ్బందిని నియమిస్తారు. ఇప్పుడు చదువు, అనుభవం, అధికారిక గుర్తింపుతో పరిగణనలోకి తీసుకుంటారు.

### సీఈవోలు ఒక కార్యదర్శులుగానే పరిగణన...

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో కార్యనిర్వాహక బాధ్యతలు చేసే వారికి ఇప్పటి వరకు పిఏసిఎస్ సీఈవోగా పరిగణించే వారు. కొత్త మార్గదర్శకాలతో మళ్లీ పాత పద్ధతినే సంఘం కార్యదర్శిగా హోదా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. వీరిని డీసీసీబీల్లో నియమించుకునేందుకు 2 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారు. అన్ని అర్హతలున్న వారికి మాత్రమే ప్రత్యేకంగా ఏర్పాటయ్యే బోర్డు ద్వారా నియమించుకునే అవకాశం కల్పిస్తారు. వీరికి మెయింటనెన్స్ గ్రాట్యుటీ లక్ష రూపాయల నుండి రూ.2.50 లక్షలకు పెంచారు.

### పీఏసీఎస్ చైర్మన్లకు సైతం...

సహకార సంఘాల చైర్మన్లకు కూడా గౌరవ వేతనం పెంచేందుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఆయా సంఘాల ఆర్థిక లావాదేవీలను బట్టి ఇప్పటి వరకు గౌరవ వేతనం తీసుకుంటున్నారు. 2006 నుండే ఈ పద్ధతి అమలువుతుంది. అది కూడా రూ. 300 నుండి రూ. 1250 వరకు మాత్రమే తీసుకునే వెసులుబాటు ఉంది. ఇక మీదట దీన్ని రూ. 5-15 వేల వరకు తీసుకునే అవకాశం కల్పించారు. ఏళ్ల తరబడి తమకు గౌరవ వేతనం ఇవ్వాలని చైర్మన్లు, సొసైటీ, డీసీసీబీ సభల్లో తీర్మానాలు చేసి ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. తాజాగా విడుదల చేసిన జీవోతో 2023, జనవరి నుండి కొత్త గౌరవ వేతనం అందుకోనున్నారు.

ఏడాదిలో రూ. 25 కోట్లకు పైగా లావాదేవీలుంటే ఆ సంఘం చైర్మన్‌కు ప్రస్తుతం నెలకు రూ. 1250 గౌరవ వేతనం ఇస్తున్నారు. జనవరి నుండి అది రూ. 15 వేలు రానుంది. రూ. 15-25 కోట్ల లావాదేవీలు నిర్వహించే వారికి ప్రస్తుతం రూ.1000 గౌరవ వేతనం కాస్త రూ. 12500, రూ. 10-15 కోట్ల లావాదేవీలు ఉన్న వారికి రూ. 600 అందుతుండగా ఇక నుండి రూ. 10 వేలు అందనుంది. రూ. 5-10 కోట్ల వరకు వ్యాపారం చేసే వారికి రూ. 500 ఇస్తుండగా కొత్తగా రూ.7500 పొందనున్నారు. రూ. 5 కోట్లలోపు వ్యాపారం చేసే సహకార సంఘం చైర్మన్ రూ. 300 వేతనం ఇస్తున్నారు. వారికి ఇప్పుడు రూ. 5 వేలు వస్తుంది. గౌరవ వేతనం పెంచడం సంతోషంగా ఉంది: ఎసిరెడ్డి దయాకర్‌రెడ్డి, పీఏసీఎస్

### చైర్మన్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సహకార పాలసీని తెచ్చింది. గౌరవ వేతనాన్ని ప్రభుత్వం పెంచడం సంతోషంగా ఉంది. గతంలో పిఏసిఎస్ చైర్మన్లకు కేవలం దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు మాత్రమే ఇచ్చే వీలుండేది. తిరిగి అవసరమూ తక్కువే. ప్రస్తుతం వరి కొనుగోలు, ఫర్టిలైజర్ వ్యాపారం, ఫెస్టిసైడ్స్ లాంటి అనేక రకాలుగా రైతుల దగ్గరకు వెళ్లేందుకు వారికి అవసరమయ్యే ఖర్చుకుగత ప్రభుత్వం కేటాయించే చిన్న మొత్తం ఏ మాత్రం సరిపోయేది కాదు. ఈ విషయంపై అనేకసార్లు రాష్ట్ర అధ్యక్షుడిగా చైర్మన్‌ల ఫోరం రాష్ట్ర కమిటీ నేతృత్వంలో ఐటి మంత్రి కెటిఆర్, సహకారశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావులకు పలుమార్లు వినతులు అందించాం. దీనిపై స్పందించిన ప్రభుత్వం వేతనం పెంచడం ఎంతో సంతోషంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి చైర్మన్ల అందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# పత్తి ధర పతనం

(మొదటి పేజీ తరువాయి..)

పత్తి రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. అనుకున్న ధర వస్తుందని ఇళ్లల్లో పత్తిని నిల్వ చేశారు. మంచి ధర పలకగానే మార్కెట్‌కు తరలించి లాభాలు గడించవచ్చని ఆశించిన పత్తి రైతులకు నిరాశే ఎదురైంది. ఈ ఏడాది జూన్, జులై మాసాల్లో పత్తి సాగు చేశారు. ఎక్కువగా ఆయకట్టు లేని గ్రామాల్లో పత్తి సాగుకు శ్రీకారం చుట్టారు. చెరువులు, బోర్లు, బావుల కింద రైతులు అదునులో పత్తి సాగు చేసి వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ఒక్కొక్క ఎకరాకు రూ. 25 – 30 వేలు పెట్టుబడితో సకాలంలో పత్తి సాగు చేశారు. జులై, ఆగస్టు మాసాల్లో కొంత మేరకు పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో దిగుబడి సాధించవచ్చని రైతులు భావించారు. సెప్టెంబర్ మాసంలో అధిక వర్షాలు రావడంతో పత్తి చెట్టు మీదనే కొంత మేరకు మురిగిపోయింది. అంతే కాకుండా పత్తి నల్లబడింది. దీంతో ఆశించిన దిగుబడి రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోయింది. ఎకరానికి 8 నుండి 10 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని ముందుగా రైతులు భావించారు. కేవలం ఎకరానికి ఐదు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో 4 క్వింటాళ్ల దిగుబడికే పరిమితమైంది. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఒక్కసారిగా ధర పడిపోయింది. దీంతో రైతులు పాలుపోని పరిస్థితిలో ఉండిపోయారు. క్వింటాకు రూ. 10 వేలు పైబలుకు ధర పలుకుతుందని ఆశించగా ప్రస్తుతం రూ. 7000-7500 వరకు మాత్రమే ధర ఉంది. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు అంటున్నారు. అందుబాటులో ఉన్న మార్కెట్‌కు పత్తిని అమ్మేందుకు తరలిస్తున్నారు. మార్కెట్ సౌకర్యం లేని రైతులు మధ్య దళారీలను ఆశ్రయించి మరింత నష్టపోతున్నారు. ఇదిలా ఉండగా పత్తి ఏరేందుకు కూలీల ఖర్చు కూడా పెరిగిపోయింది. ఒక్కొక్క కూలీకి రోజుకు రూ. 250 నుండి 300 చెల్లిస్తున్నారు. వేరే గ్రామాల నుండి కూలీలను రప్పించుకుని అదనంగా రూ. 50-100 చెల్లించి పత్తి ఏరించాల్సిన పరిస్థితి నెలకొంది. కిలోల చొప్పున అయితే కిలోకు రూ. 15 నుండి 20 చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో కూలీల ఖర్చు కూడా అధికమై రైతుల పెట్టుబడి మరింత పెరిగింది. కౌలుకు తీసుకున్న రైతుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది. అప్పుల ఊబిలో కూరుకుపోయామని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం ఇళ్లల్లో నిల్వ ఉంచిన పత్తిని వచ్చిన రేటుకు రైతులు మార్కెట్‌కు తరలించి అమ్ముతున్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని పలువురు పత్తి రైతులు కోరుతున్నారు. లేని పక్షంలో అప్పుల ఊబిలో కూరుకోక తప్పదంటున్నారు.

### పత్తి రైతులను ఆదుకోవాలి: దొంతగాని శ్రీనివాస్, రైతు



పత్తి ధర రోజు రోజుకు తగ్గుతుండడంతో రైతులు నష్టపోతున్నందున ఆదుకోవాలి. క్వింటా పత్తికి రూ. 10 నుండి 12 వేల వరకు ధర పలికేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పత్తి ఇళ్లలో నిల్వ ఉండడంతో దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది. ఒక్కసారిగా పత్తి ధర తగ్గడంతో రైతులు పాలుపోని స్థితిలో ఉన్నారు. మొదట కాసిన పత్తి నల్లగా మారింది. తక్కువ ధరకు అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఉన్న పత్తి మంచిగా ఉన్నందున క్వింటాకు రూ. 10 వేల వరకు ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.

# బొకేలు, శాలువాలు వద్దు

## వృధా ఖర్చుల స్థానంలో ఒక మంచి పనికి ముందుకు రండి

## నూతన సంవత్సరానికి ఒక కొత్త నిర్ణయం తీసుకోండి

## ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రరజలకు మంత్రి పువ్వాడ విజ్ఞప్తి

*ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*

నూతన సంవత్సరం 2023సందర్భంగా తనను కలవటానికి వచ్చే వారు ఎవ్వరూ కూడా బొకేలు, శాలువాలు తీసుకురావద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఇతర నేతలను, అధికారులను కలవటానికి వెళ్ళేటప్పుడు కూడా ఇదే విధంగా ముందుకు వెళ్ళాలని కోరారు. అలాంటి వృధా ఖర్చుల స్థానంలో విద్యార్థులకు ఉపయోపడే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. వాటి స్థానంలో విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, బ్యాగులు, వాటర్ బాటిల్స్, పెన్నులు, పెన్సిళ్లు, అంగన్వాడీ పిల్లలకు మ్యాట్లు, చిన్న వాటర్ బాటిళ్లు, ఇతరత్రా వాటిని అందించాలని కోరారు. రానున్న నూతన సంవత్సరం 2023 సందర్భంగా అందరూ ఒక కొత్త నిర్ణయం తీసుకొని అమలు చేయాలని కోరారు. నూతన సంవత్సరంలో పాటుగా జన్మదినాల సందర్భంగా ఇలాంటి సమాజ రహిత కార్యక్రమం చేపట్టడం ద్వారా పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా కూడా ఇదే విధానాన్ని పాటించాలని కోరారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు ఈ దిశగా రానున్న జనవరి 1వ తేదీ నుండి నిర్ణయాన్ని అమలు చేసి జిల్లాలో వో సరికొత్త విధానానికి నాంది పలుకాలన్నారు. నాయకులు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని ఆయా పాఠశాలల అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరారు.

# యాదాద్రిశ్రీలక్ష్మీనరసింహస్వామి వారి సేవలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రపతికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జీ.జగదీశ్వర్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, కలెక్టర్ పమేలా సత్పతి, ఈవో గీత, చైర్మన్ నరసింహమూర్తి, రాచకొండ పోలీసు కమీషనర్ మహేష్ భగవత్, డీసీపీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ఎం.వీ.భూపాల్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం కొండపైకి ప్రత్యేకంగా వేసిన సీసీ రోడ్డు మార్గం గుండా వెళ్ళారు. ఆలయంలో వారికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్రపతి ముందుగా ప్రధాన ఆలయంలో ధ్వజస్థంబానికి మొక్కి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖమండపంలో రాష్ట్రపతి, రాష్ట్రపతి కు మార్తె ఇతిశ్రీముర్ము గవర్నర్‌కు వేదపండితులు ఆలయ ముఖం మండలంలో ప్రధాన అర్చకులు నల్లంథిగల లక్ష్మీనరసింమాచార్యులు ఇతర అర్చక బృందం వేదాశీర్వచనం చేశారు. ఆశీర్వచనం చేసి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి జ్ఞాపికను అందజేవారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అద్దాల మండపం తిలకించారు. ఉత్తర రాజగోపురం ముందు రాష్ట్రపతితో మంత్రులు, అధికారులు దేవాలయ సిబ్బంది ఫోటోలు దిగారు. రాష్ట్రపతి రాక సందర్భంగా సుమారు 1400 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. పోలీసు గౌరవ వందనాన్ని రాష్ట్రపతి స్వీకరించారు. తిరిగి హెలికాప్టర్ 10.30కు హైద్రాబాద్‌కు బయలుదేరారు. యాదాద్రికి స్వామివారిని ఐదవ రాష్ట్రపతి ద్రౌపతిముర్ము దర్శించుకోగా ఆలయ పునఃనిర్మాణం తరువాత మొట్టమొదటిగా దర్శించుకున్న రాష్ట్రపతిగా నిలిచిపోయారు. భద్రత కారణాల దృష్ట్యా మధ్యాహ్నం వరకు భక్తులకు దర్శనాలు నిలిపివేశారు. లోటుపాట్లు లేకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

# యాదాద్రిలో సీసీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన సీపీ మహేష్ భగవత్



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో శుక్రవారం సీసీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సీపీ మహేష్ భగవత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదాద్రి క్షేత్రం పరిధిలోని పరసరాలన్నీ సీసీ కెమెరాలు పనిచేసే విధానాన్ని డిసీపీ నారాయణరెడ్డి ఏసీపీ కోట్ల నర్సింహారెడ్డి, ఈవో గీతల ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఆలయ అధికారులు ఉన్నారు.

# మణుగూరు పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

## - ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:*

పట్ట ణాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభు త్వం కృషిచేస్తుందని ఇందులో భాగంగా మణు గూరు పట్ట ణాన్ని ఆదర్శవంగా తీర్చిది ద్దుతానని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మణుగూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా మారుస్తానన్నారు. పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్ది భావితరాలకు అద్భుతమైన పట్టణాన్ని అందించడం కోసం కృషిచేస్తానన్నారు. ఈసందర్భంగా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.50లక్షల అంచనా వ్యయంతో త్వరలోనే వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయన్నారు. మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఏఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందిని అభినందించిన జడ్పిటీసీ

*సూర్యాపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*



శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు జరిగిన సర్వసభ్య సమావేశంలో వైద్య సిబ్బంది ప్రభుత్వం అందిస్తున్న సేవలు గురించి సర్వసభ్య సమావేశంలో తెలుపుతుండగా, నూతనకల్ జడ్పిటీసీ కందాల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో నా ఆరోగ్యం బాగా లేనప్పుడు వైద్య సిబ్బంది పరీక్షించి కోవిడ్ లక్షణాలు కనిపించడంతో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి 13 రోజులు వైద్య సేవలు అందించి నన్ను కోవిడ్‌బారి నుండి కాపాడి మరల ప్రజలు సేవలు చేసుకునే విధంగా వైద్య సిబ్బంది నాకు సేవలందించినందుకు గాను వారిని అభినందిస్తూ శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో జడ్పిటీసీ కందాల దామోదర్‌రెడ్డి తన అభినందనలు తెలిపారు.

## అయ్యప్ప స్వాముల మనోభావాలు దెబ్బతినేలా నగేష్ వ్యాఖ్యలు

### ...నిరసన తెలిపిన మాలధారణస్వాములు

*నకిరేకల్, 30డిసెంబర్, ప్రభాతవార్త:*



బైరి నగేష్ అనే వ్యక్తి అయ్యప్ప స్వామి పుట్టుక గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారని, స్వాముల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయని అయ్యప్ప మాలధారణ స్వాములు ఆవేధన చెందారు. శుక్రవారం బైరి నగేష్ అనుచిత వ్యాఖ్యలకు నిరసన వ్యక్తం చేస్తూ నకిరేకల్ పట్టణంలోని ఇందిరాగాంధీ చౌరస్తావద్ద అయ్యప్పస్వామి భక్త మండలి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్తానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో నికరేకల్ అయ్యస్వామి గుడి చైర్మన్ రఘునందన్ రెడ్డి,కార్యదర్శి నారీ రామచంద్రయ్య, గురుస్వాములు ఆరాల వెంకన్న స్వామి,రావిరాల కిరణ్ స్వామి, అశోక్ స్వామి, నకిరేకల్ అయ్యప్ప భక్త మండలి పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇళ్లు కట్టించిన ఎంపిపి

*కొండమల్లేపల్లి,30డిసెంబర్, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామ పంచాయితీ పరిధిలోని దేశముక్‌తండా గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెదిన ఏకుల అనంతర రాములు కుటుంబానికి ఎంపిపి దూదిపాల రేఖ తమ సొంత డబ్బులతో ఇల్లు నిర్మించి శుక్రవారం ప్రారంభించి వారి అందజేశారు. గతంలోకూడా ఇదేవిదంగా ఇల్లు లేక బాధపడుతున్న గుమ్మడవెల్లి , కేశ్యాతండా గ్రామాలలోని నిరుపేదలకు ఇల్లుకట్టించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,ఉప సర్పంచులు ఏకుల సురేష్; మూడావత్ మంగ్యానాయక్, కాంగ్రెస్ యువజన నాయకులు పెద్దిశెట్టి మహేందర్, నాగేంద్రబాబు, రావుల ముత్యాలు, ప్రవీణ్, ఆనంద్, విష్ణు, ప్రభ, చేవురి కార్తీక్, ఆంజనేయులు,నాగేంద్ర, తదితరులుపాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతర పోరాటం

*దేవరకొండ, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేశ్ అన్నారు. శుక్రవారం ఎస్ఎప్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని స్థానిక ప్రభుత్వం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులతో కలిసి ఎస్ఎప్ఐ జెండఆను ఎగురవేసి మాట్లాడారు. చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో ముందుకు సాగుతామని, శాస్త్రీయ విద్య కోసమే సంఘం పోరాడు తుందన్నారు. 1970లో కేరళ రాష్ట్రంలో డిసెంబర్ 29, 30, 31 తేదీలలో అధ్యయనం




పోరాటం అనే నినాదంతో స్వతంత్రం ప్రజా స్వామ్యం, సోషలిజం, ఆశయాలతో అందరికీ ప్రభుత్వమే ఉచిత విద్యను అందించాలని, చదువుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే డిమాండ్లతో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఏర్పాటు చేసుకున్నప్పటి నుంచి ఇప్పటి వరకు విద్యారంగంలో వస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించిందని, రాబోవు రోజుల్లో కూడా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, విద్య ప్రైవేటీ కరణ, కార్పోరేటి కరణకు వ్యతిరేకంగా ప్రభుత్వ విద్యా పరిరక్షణకు కూడా పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు అందుగుల రాజు, కొర్ర రాహుల్, చందు, శ్రావణ్, చంటి, మధు, ఓంకార్, సాయి, తేజ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌యుటిఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

*వేములపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం టిఎస్‌యుటిఎఫ్ కాలమానిని ఆవిష్కరణ కార క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ వేములపల్లి మండలా ధ్యక్షులు కాశిమల్ల నాగయ్య మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం టిఎస్‌యుటిఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. నూతన సంవత్సరంలోనైనా ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, స్కావెంజర్ల నియామకం జరపాలని, కెజిబివి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని పెండింగ్‌లో ఉన్న డిఏలు విడుదల చేయాలని కోరారు. టిఎస్‌యుటిఎఫ్ వేములపల్లి మండల ప్రధాన కార్యదర్శి నాగేష్‌నాయక్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలోనైనా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఎంఈఓ బాలాజీనాయక్ మాట్లాడుతూ మన ఊరు, మనబడి కార్యక్రమం ద్వారా



పాఠశాలలో మౌలిక వసతులను కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అడిట్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్రాంతి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు. ఎంపిపి పుట్టల సునీత మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అన్ని విషయాల్లో అండగా ఉంటామని తెలిపారు. వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పట్ల టిఎస్‌యుటిఎఫ్ నిరంతరం పోరాడుతుందని, వారి పోరాటాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ వేములపల్లి మండల ఉపా ధ్యాక్షులు రమేష్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. మహిళా ఉపాధ్యాక్షులు రాధిక మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని వెంటనే పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, సైదులు, జానకి రామయ్య, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, విజయలక్ష్మి, స్వర్ణ, రమాదేవి, కృష్ణయ్య, సైదానాయక్, మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ట్రస్మా స్పోర్ట్స్ మీట్

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త*

గత మూడు రోజులుగా స్థానిక విపస్య స్కూల్‌లో నిర్వహిస్తున్న ట్రస్మా స్పోర్ట్స్ మీట్ శుక్రవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు అనేవి విద్యార్థుల జీవిత వికాసానికి, శారీరక ధృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్ బొజ్జ శంకర్, బుర్రి యాదయ్య, రావుల శ్రీనివాస్‌రెడ్డి, ట్రస్మా ఇంటర్ స్పోర్ట్స్ ఫర్ స్కూల్ కన్వీనర్ కొలనుపాక రవికుమార్,



బండారు ప్రసాద్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముక్కామల రామ్మోహన్, అలుగుబెల్లి శ్యాంసుందర్‌రెడ్డి, పోలోజు నాగేందర్, జాన్‌రెడ్డి, చర్లపల్లి గణేష్, భోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*మాడ్గులపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:*

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సాంస్కృతిక సారధి, కళాకారులు రేవూరి ప్రతాప్ కొండల్ శ్రీను అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి మండలంలోని కల ్వలపాలెం గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆటపాట కార ్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, ఓటుహక్కు, పరిసరాల పరిశుభ్రత, మూఢనమ్మకాల నిర్మూలన తదితర అంశాలపై ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ క్యాక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బొడ్డుపల్లి ప్రభాకర్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీల పనుల వేగవంతం చేయాలి

*వేములపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:*



హరితాహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటేందుకు ఏర్పాటు చేసిన నర్సరీల పనులను వేగవంతం చేయాలని ఎంపిపి పుట్టల సునీత కృపయ్య తఅన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ హరితాహారం నర్సరీని వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధనశశిధర్‌రెడ్డి, ఎంపి డిఓ నరసింహలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నర ్సరీలో మొక్కల పెంపకంపై విత్తనాలను విత్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గజగంటి శ్రవణ్‌కుమార్, ఎపిఎం మీరాజోద్దీన్, ఫీల్ అసిస్టెంట్ గుడుగుంట్ల తులసి, బిల్‌కలెక్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

*కోదాడ రూరల్, డిసెంబర్ 30 (ప్రభాతవార్త*



సహకార సంఘాలను మరింత బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం సొసైటీ చైర్మన్‌లకు గౌరవ వేతనం, సీఈవోలకు ఉద్యోగ భద్రతకయు గాను హెచ్ఆర్ పాలసీ అమలు చేస్తూ జీవో ఇవ్వడం పట్ల కోదాడ బ్రాంచి పరిధిలోని సహకార చైర్మన్లు, సీఈవోలు ఎమ్మెల్యేను కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చైర్మన్‌లు గ్రామాల్లో ఉన్న రైతులకు మరింత బాధ్యతగా సేవలందించాలన్నారు. రైతులకు గతంలో ఎన్నడూ లేనంతగా సొసైటీల ఆధ్వర్యంలో రుణాలు అందజేశామని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కొండా సైదయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మమధుసూదన్, సహకార చైర్మన్లు ఆవుల రామారావు, నలజాల శ్రీనివాస్, ముత్తవరపు రమేష్, గింజుపల్లి రమేష్, చందు నాగేశ్వరరావు, డాక్టర్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**......జెసి బాస్కర్‌రావు**

*పెద్దఅడిశర్లపల్లి,30డిసెంబర్, (ప్రభాతవార్త:*



మండలంలోని ధ్యాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని అంగడిపేట స్టేజివద్ద ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు, నిల్వ ఉన్న ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి సెంటర్‌లలో ఉన్న ధాన్యం వారంలోగా కొనుగోళ్ల పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు పండించిన చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. జనవరి మొదటివారంలోగా కొనళ్ల పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు పొలాలవద్దనే ధాన్యం ఆరబెట్టుకుని, నిర్ణీత తేమ శాతంతో, మట్టి, రాళ్ల లేకుండా శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాలకుతీసుకురావాలని ఆయన రైతులలకు సూచించారు. ఈ ఆకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ యల్లూరి వల్లపురెడ్డి, సీఈవో వెంకటేశ్వర్‌రెడ్డి, ఏవో పాండు, సిబ్బంది మహేష్, భిక్షం, ప్రభాకర్; తదితరులు పాల్గొన్నారు.

# సాదారణ కార్యవర్గ సమావేశం

*చండూరు,30డిసెంబర్,(ప్రభాతవార్త:*

స్థానిక రైతు సేవా సహకార సంఘంచండూరునందు శుక్రవారం సాధారణ కార్యవర్గ సమావేశం అధ్యక్షులు కోడి సుష్మ వెంకన్న అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సంఘం జమ ఖర్చులను పరిశీలించి, సంఘం ఆవరణ చుట్టు ప్రహరీ గోడ కట్టాలని పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు. అదేవిధంగా గత 3నెలల క్రితం సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి అలువాల వెంకటేశ్వర్లు విధినిర్వహణలో అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులకు సహకార చట్టం ప్రకారం అన్నిరకాల అలవెన్స్ వర్తింపజేయనున్నట్టు కార్యవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గుండమల్ల శ్రీనివాసులు , సభ్యులు బోడ ఆంజనేయులు, కట్ట బిక్షం, చింత శకుంతల, దోటే నర్సాజి, మిట్టపల్లి రాజు, మొగుదాల దశరథ, అచ్చిన శ్రీనివాసులు , చెరుపల్లి ఆంజనేయులు, బానావత్ గాంశీరాం, సిఈవో ఆమెర్ కమాల్ , సిబ్బంది పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

*చండూరు/గట్టుపల్,30డిసెంబర్,(ప్రభాతవార్త:*

శుక్రవారం గట్టుపల్ గ్రామంలో 6,8 వార్డులలో గ్రామ పంచాయితీ నిధులతో సర్పంచ్ ఇడం రోజా,జెడ్‌పిటిసి కర్నాటి వెంకటేశంతో కలిసి సిసిరోడ్డు పనులనుప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రోజా మాట్లాడుతూ ఈ 4సంవత్సరాల కాలంలో గ్రామ పంచాయితీ నిధులతో ఇప్పటివరకు 2కోట్ల రూపాయలతో సిసి రోడ్ల పనులు చేశామని, త్వరలో ఎమ్మెల్యే సహకారంతో మరికొన్ని సిసి రోడ్లు ఏర్పాటుచేస్తామని తెలిపారు. మిషన్ భగీరథ ప్రాజెక్టు కింద 16కి.మీ. కృష్ణ పైప్‌లైన్‌తో ఇంటింటికి నల్లా కనెక్షన్ ఏర్పాటు చేసి మిషన్ భగీరథ త్రాగునీరు అందిస్తామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ ప్రజలంతా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సమస్యలు వచ్చినప్పుడు గ్రామ కార్యదర్శి, సిబ్బంది తెలపాలని , పరిశుభ్రమైన గ్రామంగా ఏర్పాటుచేసుకోవడంలో పాలు పంచుకోవాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నేల భ్రమరాంబ కుమార్, జిల్లా పద్మ, విష్ణుమూర్తి, పగిళ్ల శంకర్,



ఇడం వెంకటేశం, బీమగాని నాగమ్మ,మల్లేశం, టిఆర్ఎస్ నాయకులు పోరెడ్డి ముత్తిరెడ్డి, బండారి చంద్రయ్య, ఇడం గణేష్, కర్నాటి అబ్బయ్య, తీరందాసు ఆనంద్, దోర్నాల అమరేందర్, మాదగాని వెంకటేష్, బిపిఎల్ గౌడ్, పున్న కిషోర్, పెదగాని ప్రసాద్, చేరుపల్లి రమేష్‌నేత, సందీప్ , అయోధ్య రుద్ర , తదితరులు పాల్గొన్నారు.

# బిర్యాని అడ్డా ప్రారంభించిన ఎమ్మెల్యే కంచర్ల

*నల్లగొండ కల్చరల్,30డిసెంబర్,(ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్‌రోడ్‌లోని టెంపుల్ ఎదురూ నూతనంగా ఏర్పాటు చేసిన బిర్యాని అడ్డాను స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిర్యాని అడ్డాను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. రుచికరమైన , నాణ్యమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ బిర్యాని అడ్డాలో ఆర్డర్ చేసుకున్నవారికి ఉచితంగా హోమ్ డెలివరీ చేయడబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సూర్యాపేట కౌన్సిలర్ ఎండి. జహంగీర్, నిర్వాహకులు పర్వాన్, హాజి, రహీం, తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల డీలర్లు రైతుల క్షేత్ర ప్రదర్శన

**-పాల్గొన్న మాజీ శాసనమండలి చైర్మన్ నేతి విద్యాసాగర్**

*మాడ్గులపల్లి, డిసెంబర్ 30 (ప్రభాతవార్త:*




మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రం గార్డెన్‌లో రైతు తండు సైదులుగౌడ్ వ్యవసాయ క్షేత్రంలో గడ్డిపల్లి కెవికె ఆధ్వర్యంలో పండ్లు, వాణిజ్య పంటల విత్తనాల డీలర్లు రైతులకు క్షేత్రప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డ్రాగన్ ఫ్రూట్ శ్రీగంధం సపోటా తదితర పండ్లు, వాణిజ్య పంటల మొక్కలు పెంపకం గురించి అవగాహన కల్పించారు. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాడుతున్న ఎరువులు, మందులు, విత్తన రకాలు తదితర అంశాలను క్లుప్తంగా తెలుసుకున్నారు. మాజీ ఏడిఏ శంకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్షేత్ర ప్రదర్శన కార్యక్రమానికి మాజీ శాసనమండలి చైర్మన్ నేతి విద్యాసాగర్ పాల్గొని పలు రకాల వాణిజ్య పంటలను సాగు చేస్తున్న రైతు తండు సైదులుగౌడ్‌ను అభినందించారు.

# అయ్యప్ప మహాపడిపూజ

*నల్లగొండ కల్చరల్,30డిసెంబర్,(ప్రభాతవార్త:*

అయ్యప్ప గురుస్వామి కంజర శ్రీను , జ్యోతిల ఆధ్వర్యంలో నల్లగొండలోని మణికంఠనగర్‌లోగల అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం అంధుల పాఠశాల విద్యార్థులకు,చారుమతి చైల్డ్‌కేర్‌సెంటర్‌లోని అనాథ విద్యార్థులకు,లెప్రసీ కాలనీలోనిపేదలు, శాంతి మహిళా మండలి వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ్‌పాటి శ్రీను గురుస్వామి, సురేష్, రాజు, భరత్, సాయివరుణ్, దాతలు ,భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం

**-ప్రశంసా పత్రాల పంపిణీ**

*నాగార్జునసాగర్, డిసెంబర్ 30 (ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు కొరసాల చిత్ర కళా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు చిత్రకళ పరిషత్ వారి ప్రశంస పత్రాలను గోల్డ్‌మెడల్‌ను ప్రిన్సిపాల్ రజనీకాంత్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని కళలను అభ్యసించాలని చిత్రలేఖనం ద్వారా విద్యార్థుల ఆలోచన శక్తి సృజనాత్మకత ధ్యానం దారణ పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్‌రావు, అక్బర్‌ఖాన్, ఆంజనేయులు, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రీట్ వెండర్స్ పట్టణ స్థాయి సమావేశం

*నాగార్జునసాగర్, డిసెంబర్ 30 (ప్రభాతవార్త:*



నందికొండ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం స్ట్రీట్ వెండర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ ఎస్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులు పట్టణంలో విచ్చలవిడిగా తోపుడు బండ్లు నిలుపుతున్నారని, చెత్తను రోడ్లపైన వేస్తున్నారన్నారు. పట్టణ ప్రజలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. పిఎం స్వా నిధి పథకం కింద తీసుకున్నటు వంటి రుణాలు సక్రమంగా చెల్లించాలన్నారు. ఇటువంటి రుణాల చెల్లింపు కోసం మున్సిపాలిటీ నుండి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి బ్యాంకర్స్‌కు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రవీందర్‌రెడ్డి, పోలీస్ ఏఎస్ఐ, బ్యాంక్ ఆఫీసర్లు, మెప్మా టిఎంసి బక్కయ్య, విక్రయదారులు, టిఎల్ఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో టాస్క్ తరగతులు ముగింపు

*కోదాడ రూరల్, డిసెంబర్ 30 (ప్రభాతవార్త*

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. టాస్క్ ట్రైనర్ టి. వెంకటేష్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం సిఎస్ఈ, ఈఈఈ విద్యార్థులకు ఆప్టిట్యూట్, రీజనింగ్, మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ టాస్క్ కోర్సులు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీలలో సులువుగా ఉద్యోగాలు పొందుటకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. విజయ్‌కుమార్, అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, అకాడమిక్ డైరెక్టర్ నాగార్జునరావు, వివిధ విభాగాధిపతులు స్రవంతి, ఇజాజ్, నరేష్‌రెడ్డి, జనార్ధన్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి: జెసి

పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్30 ప్రభాతవార్త:

మండలంలో ఉన్న ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు మండలంలోని అంగడిపేట స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్ ను ఆయన పరిశీలించారు. అనంతరం మండలంలో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, ప్రస్తుతం ఐకెపి సెంటర్‌లో నిల్వ ఉన్న ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి సెంటర్‌లో ఉన్న ధాన్యన్ని వారంలోపు పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు, రైతులు పండించిన చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. జనవరి మొదటి వారంలోగా కొనుగోలు మొత్తం ప్రక్రియ



పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని పొలాల వద్దనే ఆరబెటుకుని తేమ శాతం, చెత్త, తాలులేకుండా శుభ్రమైన ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి, సీఈవో వెంకటేశ్వర్‌రెడ్డి, ఎవో పాండు, సిబ్బంది మహేష్, బిక్షం, ప్రభాకర్, అంకుల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ చేయాలి: దినేష్‌నాయక్

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 30:



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగు సంవతసగ్రలు అవుతున్న ఇప్పటి వరకు రుణమాఫీ చేయలేదని వెంటనే రైతు రుణమాఫీ చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రమావత్ దినేష్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతుబంధు ఇస్తున్నామని చెప్పిన రైతులకు సబ్సిడీపై వచ్చే పరికరాలు, రుణాలు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. అకాల వర్షాలతో రైతులకు నష్టం వాటిల్లిందని, పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలవుతూన్నరన్నారు. వెంటనే రైతులకు వడ్డీతో కలిసి రుణమాఫీ చేయాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ప్రగతి భవన్ ముట్టడి చేస్తామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో రమావత్‌నాగేందర్‌నాయక్‌నాయక్, రమావత్ సర్ధార్‌నాయక్, జటావత్ చందునాయక్, బాలునాయక్, నాగునాయక్ పాల్గొన్నారు.

# మనఊరు మనబడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

హాలియా, ప్రభాతవార్త.

మన ఊరు మనబడి పనులు వేగంగా కావడం లేదని జనవరి 5లోపు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి బిక్షపతి అన్నారు. శుక్రవారం అనుముల మండలంలోని ఎమ్‌పీపీఎస్ కొత్తపల్లి, ఎమ్‌పీపీఎస్ పంగవానికుంటతంగ, మోడల్ స్కూల్స్, జెడ్‌పీహెచ్‌ఎస్ ఎమ్‌అర్‌సీ అనుముల, ఎమ్‌పీపీఎస్ ఎమ్‌అర్‌సీ హాలియా పాఠశాలలను సందర్శించారు. ఈసందర్భంగా ఎమ్‌డీఎఫ్



నిర్వహాణలో మెను సక్రమంగా పాటించాలని, నాణ్యత, విద్యార్థులకు సరిపోయే విధంగా కూరలు వండించాలని ప్రధానోపాధ్యాయులకు అదేశించారు. ఎఫ్‌ఎల్‌ఎనన రిజిస్టర్లు అందుబాటులో ఉండాలని, కృత్యాధార బోధనకు సంబంధించిన పాఠ్య ప్రణాళికలు అందుబాటులో ఉండేటట్లు ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అదనపు తరగతుల నిర్వహాణను తెలుసుకని జనవరి 10 లోపు సిలబస్ పూర్తి చేసి డివిజన్ క్లాస్‌లు చేపట్టాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు , ఉపాధ్యాయులకు సూచించారు. అయన వెంట మండల విద్యాధికారి లావూరి బాలు, పాఠశాల ప్రధానోపాద్యాయులు వెంకట్‌రెడ్డి, ఝాన్సీ, రాంమూర్తి తదితరులు ఉన్నారు.

# ఎఎంసి చైర్మన్‌గా చంద్రారెడ్డి నియామకం

### ఆదర్శ రైతుకు దక్కిన అరుదైన గౌరవం

త్రిపురారం,డిసెంబర్ 30 ప్రభాతవార్త

రైతుకుటుంబంలో జన్మించి వ్యవసాయానే తన ఊపిరిగా నూతన వరవడులతో వ్యవసాయానికి అధునీక సాంకేతికతను జోడించి రైతు రాజుగా ఎలా కావాలో తెలియజేసిన అభ్యుదయ, అదర్శ రైతుకు అరుదైన గౌరవంగా మార్కెట్ చైర్మన్ పదవి దక్కడం అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్రిపురారం మండలకేంద్రానికి చెందిన పటేల్ డైరీ నిర్వాహకులు మర్ల చంద్రారెడ్డిని నిడమనూరు వ్యవసాయ మార్కెట్‌కమిటి చైర్మన్‌గా నియమిస్తూ మార్కెటింగ్‌శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాడి–పంట రెండు కళ్ళుగా చెమటోడ్చి తను పనిచేయడంతో పాటు పలువురికి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించడంతో పాటు వ్యవసాయం గౌరవ ప్రధమైన వృత్తిగా నేటి యవత రాణించాలనే దృష్టితో నూతన వ్యవసాయ పద్ధతులకు శ్రీకారం చుట్టి డమ్మ్ముసీడర్, యాంత్రికరణ ద్వారా ఖర్చు తగ్గించి సులువైన పద్ధతిలో నారు విత్తే విధానాన్ని మండలకేంద్రానికి పరిచయం చేశానన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు వ్యవసాయా నుబంధరంగాలను ప్రోత్సాహించి తక్కువ వ్యయంతో ఎక్కువ ఫలసాయం పెంపొందేందుకు క్షేత్రస్థాయిలో రైతులకు అవగామన కల్పించడంతో పాటు శాస్త్రవేత్తల, అధికారుల సూచనలు పాటించడంతో అధిక లాభాలు పొందవచ్చ నన్నారు. వ్యవసాయంతో పాటు గెదేల, గొర్రెలపెంపకడంతో పాటు సేంద్రియ సాగుపట్ల విస్తృత ప్రచారం కల్పించి రైతుల మదిలో సుస్థిరస్థానం పొందారు.

**మంత్రిని కలిసిన మర్ల**

నిడమనూర్ మార్కెట్‌కమిటి చైర్మన్‌గా



నియమితులైన మర్ల చంద్రారెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే నోముల భగత్‌తో కలిసి మంత్రిని జగదీష్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మంత్రి చంద్రారెడ్డిని అభినందించారు. అయన వెంట మార్కెట్‌కమిటి వైస్‌చైర్మన్ రామలింగయ్యలున్నారు.

**మర్ల చంద్రారెడ్డికి అభినందనల వెల్లువ:**

నిడమనూర్ మార్కెట్‌కమిటి చైర్మన్‌గా నియమితులైన మర్ల చంద్రారెడ్డిని శుక్రవారం పలువురు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాల నాయకులతో పాటు వివిధ వర్గాల వారు అభినందించారు. అయనకు

## నూతన జాతీయ విద్యా విధానాన్ని తరిమికొట్టాలి




హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 30:

53 ఏళ్ల ఎస్ఎఫ్ఐ ఉద్యమ స్పూర్తితో నూతన జాతీయ విద్యా విధానాన్ని తరిమికొట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐఅవిర్భావం సందర్భంగా హాలియా ప్రధాన సెంటర్‌లో ఎస్ఎఫ్ఐ జెండాను అవిష్కరించి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన విద్యార్థుల న్యాయం కోసం పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంటన విడుదల కాక అనేక మంది పేద మద్యతరగతి విద్యార్తులు ఉన్నత చదువులు మద్యలో అపేస్తున్నారన్నారు. తక్షణమే విడుదల చేయకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై విద్యార్ధి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంత వరకు పోరాడతామన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, చందు, సాయితేజ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 30:



బీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కంచెర్ల చంద్రశేఖర్‌రెడ్డి చేసిన సేవ కార్యక్రమాల్లో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 9, 10 తరగతి విద్యార్థినులతో శుక్రవారం అవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ కంచెర్ల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలకు అనందాలను పంచాలని, సకల శుభాలు కలుగచేయాలని, రైతులకు లాభాలను తెచ్చిపెట్టాలని కోరుకున్నారు. బాలికల చేత కార్యక్రమం నిర్వహించడం అనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఅర్ఎస్ నాయకులు సుందర్‌రెడ్డి, వర్ర వెంకట్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, అరవింద్ కుమార్, శ్రీనివాస్, రోహిత్‌రెడ్డి, ఫైజాల్, రాజుగౌడ్, సాయి పాల్గొన్నారు.

## రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవాలి



త్రిపురారం,డిసెంబర్ 30 ప్రభాతవార్త

వ్యవసాయానుబంధరంగాలను ప్రోత్సాహించడంతో పాటు నూతన అధునీక సాంకేతికతను వినియోగించుకొని రైతులు అదాయాన్ని రెట్టింపు చేసుకోవాలని నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ చింతల సుశీల అన్నారు. శుక్రవారం కంపసాగర్ కృషివిజ్ఞానకేంద్రంలో నాబార్డు అర్థిక సహకారంతో కూరగాయల సాగులో అవలంభిస్తున్న నూతన సాంకేతిక పద్ధతులపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులు కూరగాయల సాగులో ప్రోట్రెనర్సరీ, డిప్‌గిరిగేషన్, ఫర్టిగేషన్, టమాటలో ట్రెల్లిస్ పద్ధతి, పందిళ్లపై తీగల జాతీ, కూరగాయల సాగు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సంగీతలక్ష్మి మాట్లాడుతూ ఉద్యానవన పంటల సాగు అవశ్యకతను వివరించారు. పాలెం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ గోవర్ధన్ మాట్లాడుతూ సమీకృత వ్యవసాయంలో పోషకాహర పెరటి తోటల ప్రాముఖ్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.శ్రీనివాస్‌రావు, నాబార్డు డిడిఎంలు వినయ్‌కుమార్, సత్యనారాయణ, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్, శాస్త్రవేత్తలు హిమబిందు, పల్లవి, రాములమ్మ, వ్యవసాయ, ఉద్యానవనశాఖాధికారులు తదితరులు

## వంట ఏజెన్సీ నిర్వాహణపై హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి



మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 30 ప్రభాతవార్త

పాఠశాలలో వంట ఏజెన్సీ నిర్వహణపై హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని బాధితులు కోరారు. శుక్రవారం ఎఐటియూసి మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి ఎండి సయీద్, బంటు రాజేశ్వరిలతో కలిసి అర్డీఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఏజెన్సీ నిర్వాహకులు భాగ్యమ్మ, బుజ్జమ్మలతో కలిసి వారు మాట్లాడుతూ దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో జడ్‌పి ఉన్నత పాఠశాలలో గత 8ఏళ్లుగా వంట చేస్తున్న ఏజెన్సీని రాజకీయ వత్తిళ్లతో తొలగించారని, బాధితులు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకొని వంట చేస్తున్నారన్నారు. కాగా ప్రధానోపాధ్యాయులు వీరికి బదులు వేరే వారితో వంట చేయిస్తున్నారని, ఉన్నతాధికారులు స్పందించి హైకోర్టు ఉత్తర్వుల మేరకు మాకు

## స.హ చట్టం సమగ్ర అమలుపై శిక్షణ

త్రిపురారం,డిసెంబర్ 30 ప్రభాతవార్త

సమాచార హక్కు చట్టం 2005ను పాదర్శకంగా, సామర్ధవంతంగా అమలు చేసేందుకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం సంఘం రాష్ట్ర అధ్యక్షులు సరికొండ రుషికేశ్వర్‌రాజు అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సమాచార హక్కుచట్టం అమలులో ప్రభుత్వ కార్యాలయాల్లోని పిఐఓ, ఎపిఐఓలకు చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పూర్ణ చందర్, క్రాంతికుమార్‌తో ఎంపిఓ దూపాటి బిక్షంరాజు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ పాల్గొనాలి

*మోతె, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కోదాడ పట్టణంలో జరిగే ఆత్మీయ సమ్మేలన కార్యక్రమానికి మోతె మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెసన కుటుంబ సభ్యులందరూ పాల్గొనాలని మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు నిత్య కృషి వలుడు, ఆపర భగీరథుడు, నల్గొండ ఎంపీ, కెప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి ఆధ్వర్యంలో జనవరి 1వ తేదీన నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో విందుతో, ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారు. కావున ఈ యొక్క కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించిన సీఐ



*అర్వపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*

జాజిరెడిగూడెం గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ సిబ్బంది సైదుల మహేష్ తండ్రి సైదుల సోమనర్సయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సీఐ ఎల్లంల మన్మోహన్ శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పిఈటీ ఎల్లం కొమిరెల్లి, బారతి, క్రాంతి కుమార్, పులిచెర్ల మధుసుదన్, సైదులు మల్లికార్జున్‌గౌడ్, రమేస్ పాల్గొన్నారు.

## పలువురి పరామర్శ



*అర్వపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*

జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గ్రామపంచాయితీ సిబ్బంది సైదుల సోమనర్సయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం సోమనర్సయ్య పార్ధీవ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సింగ్ నాగమ్మ శ్రీనివాస్‌గౌడ్, సిగ నజీర్‌గౌడ్, నర్సింగ్ కృష్ణమూర్తి, ఆకారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన సెక్టోరియల్ అధికారి



*ఆత్మకూర్‌ఎస్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశ్రాఖ సెక్టోరియల్ అధికారి దేవరశెట్టి జనార్ధన్ శుక్రవారం సందర్శించారు. పాఠశాల విద్యార్థుల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో జరిగిన పుడ్ పెస్టీవల్ గురించి అడిగి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు. వారిని అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులకు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ నాగభూషణం, ఉపాధ్యాయులు నాగలక్ష్మీ, సంతోష్‌కుమార్, వనజ, ప్రభాకర్ పాల్గొన్నారు.

## శేఖర్ మృతి పట్ల నాయకుల సంతాపం



*పెన్‌పహాడ్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*

మండల పరిదిలోని అన్నారం బ్రిడ్జి గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంటు శేఖర్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. శుక్రవారం ఆయన భౌతిక దేహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మీసాల రమణ దేవయ్య, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పోకల రాములు, ఉపసర్పంచ్ ఎగ్గిడి పద్మ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, అన్నారం సర్పంచ్ ధనియాకుల కోటమ్మ సత్యనారాయణ,మాజీ ఎంపీపీ మండలి జ్యోతి పిచ్చయ్య, కూరపాటి రవి, శ్రవణ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, వీరస్వామి, నాగరాజు, కృష్ణారెడ్డి, గౌతం రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## రాములు మృతి పార్టీకి తీరనిలోటు



*నూతనకల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*

గోల్కొండ రాములు మృతి పార్టీకి తీరనిలోటు అని కాంగ్రెస్‌పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ గుడిపాటి నర్సయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మృత దేహంపై పార్టీ కండువా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వరం చంద్రకళ, కాంగ్రెసన పార్టీ నూతనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు బోడుపల్లి అంజయ్య, ఇమ్మారెడ్డి లింగారెడ్డి, మొగుల వెంకన్న, కేశవచారి, మరికంటి రమేష్, యువజన నాయకులు జటంగి గణేష్, మధు, గంగయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*నూతనకల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన మట్టపల్లి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం, బీఆర్‌ఎస్ నాయకులు పన్నాల సైదిరెడ్డి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ వెంకన్న, సౌనయ్య, అశోక్‌రెడ్డి, శ్రీహరి, సతీష్ పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఆసుపత్రిని సందర్శించిన వైద్య బృందం

*తుంగతుర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా నంగునూరు వైద్య బృందం శుక్రవారం సందర్శించారు. ఈ మేరకు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలతో పాటు పరిసరాలను పరిశీలించారు. ప్రజలకు వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ డాక్టర్ మమత, డాక్టర్ మమత, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ వీణ, హెడ్ నర్స్ సునందిత, పార్మసిస్ట్ తునికి నాగరాజు, సతీష్, చొక్కయ్య, స్టాప్ నర్సులు సునంద, కవిత, శ్రీదేవి, కవిత, ఉపేంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రామకృష్ణ జన్మదిన వేడుకలు



*ఆలేరుటౌన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*

ఆలేరు నగరపురపాలక సంఘం 12వ వార్డుకు చెందిన మాజీ వార్డు మెంబర్, బీఆర్‌ఎస్ నాయకులు జింకల రామకృష్ణ జన్మదినం సందర్భంగా డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం తన నివాసంలో కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమిది రవీందర్‌గౌడ్, యాదగిరిగుట్ట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య, ఆర్‌టీఏ మెంబర్ పంతం కృష్ణ, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, ముదిగొండ శ్రీకాంత్, మన్నే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ



*ఆలేరుటౌన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*

పట్టణ కేంద్రంలో భరతమాత ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ అటల్ బీహార్ వాజిపేయి జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున స్థానిక జడ్పిహెస్ పాఠశాలలో అట్లాస్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, 5వ వార్డ్ కౌన్సిలర్ సంగు భూపతి, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ పట్టణ ప్రధాన కార్యదర్శులు పులిపలుపుల మహేష్, కటకం రాజు, ఉపాధ్యక్షులు పగడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



*తుంగతుర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా ఉపాధాయ బాధ్యతలను నిర్వహించడంతో పాటు మేము కూడ మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదుగుతామని తమ భావాలను ఒకరి తర్వాత ఒకరు తెలియజేశారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులుగా బి. కావ్య, కలెక్టర్‌గా డి. మౌనిక, డీఈఓగా ఐ. మేఘన, విద్యాశాఖ మంత్రిగా కటకం శృతి, ఎస్పీగా బి. మధుప్రియలు ఆయా పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండగడువుల యాకయ్య, ఎర్ర హరికిషన్, బాస్కర్, సహదేవ్, కృష్ణవేణి, హరిత, సోమలక్ష్మీ, శ్రీనివాస్‌రాజు, హరీష్, నవీన్, రమేష్, రమాదేవి, లావణ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో నేరేడుచర్లకు ఉత్తమ మున్సిపాల్టీగా అవార్డ్

**- రావులపల్లి దంపతుల సేవలు అభినందనీయం**

**- మున్సిపల్ ఛైర్మన్ చందమళ్ల జయబాబు**





నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 30 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపల్ సిబ్బంది, పాలకవర్గం ప్రజల సహకారంతో ఉత్తమ మున్సిపాల్టీగా ఎంపికై అవార్డ్ పొందిందని నేరేడుచర్ల మున్సిపాల్టీ ఛైర్మన్ చందమళ్ల జయబాబు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం స్థానిక మున్సిపాల్టీ ఆవరణలో స్వచ్ఛ సర్వేక్షణ్ -2022లో భాగంగా ఉత్తమ మున్సిపాల్టీ అవార్డు పొందగా ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతులు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు, మెప్మా సిబ్బందికి, పాలకవర్గ సభ్యులకు, కార్యాలయ సిబ్బందికి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో పాటు స్థానిక దాతల సహకారంతో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో ఆదర్శ మున్సిపాల్టీగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ సన్మానంతో పాలక వర్గానికి, సిబ్బందికి మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఇప్పటికే రావులపల్లి ప్రసాద్ దంపతులు మున్సిపాల్టీకి రూ. 20 లక్షల విలువగల వైకుంఠ రథంతోపాటు ఫ్రీజర్‌ను విరాళంగా అందించారని, నేడు ఉత్తమ మున్సిపాల్టీగా ఎంపికై అవార్డ్ పొందిన సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ మాట్లాడుతూ నేరేడుచర్ల ప్రజలతో తమకు ఉన్న అనుబంధం మరువలేనిదని, తాను ఏ ప్రాంతంలో ఉన్నా నేరేడుచర్లలో జరిగే ప్రతి సేవా కార్యక్రమంలో పాలుపంచుకుంటూ భాగస్వాములవుతామన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఉత్తమ మున్సిపాల్టీగా ఎంపికైన పారిశుద్ధ్య కార్మికులను, ఆర్పీలను, పాలకమండలి సభ్యులను సన్మానించడం తమ బాధ్యత అన్నారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బంది, మెప్మా సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, పాలకవర్గ సభ్యులను, శాలువాలతో, బొకేలతో జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. తదుపరి రావుల పల్లి ప్రసాద్‌అరుణలను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కొణతం చిన వెంకటరెడ్డి, కొదమగుండ్ల సరిత, అలక సరిత, సయ్యద్ బాషా, నూకల సుగుణమ్మ, రణపంగ నాగయ్య, అమరారపు లలిత భరత్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్య నారాయణరెడ్డి, లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, కొణతం సీతారాంరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, కర్రి సూరిబాబు, గుండా సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాసరావు, లింగన బోయిన రామకృష్ణ, చల్లా ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, మాజీ ఎంపిపి తాటికొండ రామనర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నాయకులు ముందస్తు అరెస్ట్

మేళ్ళచెరువు డిసెంబర్ 30 ప్రభాతవార్త



స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం గిరిజన సంఘాల ప్రగతిభవన్ ముట్టడి పిలుపు సందర్భంగా గిరిజన సంఘాలనాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పూచీ కత్తులపై తదుపరి విడుదల చేశారు. గిరిజన సంఘాల ముఖ్య నాయకులు ధరావత్ రవీంద్రనాయక్, భూక్యా శోభన్‌నాయక్, బాణోతు హుస్సేన్‌నాయక్, నాగేశ్వర్‌నాయక్, బాబునాయక్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు ముందస్తుగా అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సురేష్‌యాదవ్ తెలిపారు.

# ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

మేళ్ళచెరువు డిసెంబర్ 30 ప్రభాతవార్త



స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా సామూహిక కుంకుమార్చనలు, పాలాభిషేకములు, విష్ణుసహస్రనామ పారాయణములు, సప్తహారతులు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాథుని నర్సింహాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌లను సన్మానించించిన మార్కెట్ ఛైర్మన్

తిరుమలగిరి డిసెంబర్ 30 ప్రభాతవార్త



తిరుమలగిరి జర్నలిస్ట్‌లను తిరుమలగిరి మార్కెట్ కమిటి ఛైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్‌లు టియు డబ్ల్యుజె 143, ఐజెయు సంఘాల జర్నలిస్ట్‌లను సులుగూరు శ్రీనివాస్, కొమ్మిడి సుధీర్‌రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, గంగాధర్, వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. జిల్లా కమిటిలో కీలకమైన పదవులు పొందినందుకు వారిని సన్మానించారు. జర్నలిస్ట్ వృత్తి కత్తి మీద సాములాంటిదని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పని చేసే వారే జర్నలిస్ట్‌లన్నారు. జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తానని ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ ఫలాలు జర్నలిస్ట్‌లకు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, రాము, చొల్లేటి రాములు, ఉపేందర్, భాస్కర్, ప్రశాంత్, విజయ్, వివిధ సంఘాల జర్నలిస్ట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని తల్లికి శ్రద్ధాంజలి

తిరుమలగిరి డిసెంబర్ 30 ప్రభాతవార్త



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాతృమూర్తి మృతి చెందడంతో తిరుమలగిరి మండల బిజెపి నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మేడబోయిన యాదగిరి, మూల వెంకటరెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కొండా సోమయ్య, వెంకన్న, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

నడిగూడెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



చేప పిల్లల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక సారంగేశ్వరస్వామి చెరువులో ఆమె చేప పిల్లలను వదిలిన అనంతరం మాట్లాడారు. మత్స్యకార్మికులకు ఈ పథకంతో ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయన్నారు. చేపల పెంపకం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షులు చిలక శ్రీనివాస్, సభ్యులు నాగేశ్వరరావు, భాస్కర్, కమలాకర్, మల్లిఖార్జున్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

కోదాడ రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నూతనంగా ఎన్నికైన టియుడబ్ల్యుజె 143 యూనియన్ కమిటీ సభ్యులు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని అంజన్ ఇండేన్ గ్యాస్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన కారింగుల అంజన్‌గౌడ్, టియుడబ్ల్యుజె 143 యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్, కోశాధికారి పడిశాల రఘు, యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బంకా వెంకటరత్నంలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సత్తిరాజు, పూర్ణచందర్‌రావు, మాతంగి సురేష్, హరి, బీసీ సంఘం నాయకులు కొలిచలం శ్రీను, కమలాకర్, నవీన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు డబల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలి

నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా మీడియాలో పని చేస్తున్న జర్నలిస్ట్‌లందరికీ డబల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని నేరేడుచర్ల మండల ఏపియుడబ్ల్యుజె జాతీయ కార్యవర్గ సభ్యులు దొంతిరెడ్డి కరుణారెడ్డి, రాష్ట్రనాయకులు టిఎన్.స్వామి, అలక సైదిరెడ్డి, పారేపల్లి సుధీర్, మానుకొండ రాంరెడ్డిలు డిమాండ్ చేశారు. నేరేడుచర్లలో వారు మాట్లాడుతూ గతంలో రాష్ట్ర మంత్రి కెటిఆర్ జర్నలిస్ట్‌లకు డబల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని వాగ్దానం చేశారు. దానికి అనుగుణంగా మండల కేంద్రాలలో పని చేస్తున్న జర్నలిస్ట్‌లకు ప్రభుత్వ భూమిని కేటాయించాలన్నారు. లేదా భూమిని కొనుగోలు చేసి డబల్ బెడ్‌రూం ఇండ్లను ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్‌ల సంఘం నాయకులు ఈగా శ్రీనివాసరావు, కృష్ణయ్య, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హోమాలు

నడిగూడెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని రత్నవరం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం ధనుర్మాస వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలకు సంప్రోక్షణ, అభిషేకాలు, హోమాలు, అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. హోమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. తిరుప్పావై కార్యక్రమం చేపట్టారు. కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చైతన్యమూర్తి, శివయ్య, పవన్ ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది.

# కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు

*మర్రిగూడెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలనరి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బడా శ్రీశైలం పిలుపునిచ్చారు. శుక్ర వార ం మండల కేంద్రంలోని అమరవీరుల భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు నెం వేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతుల రుణాలన్నీ ఏకకాలంలో మాఫీ చేయాలని, పేద రైతులు, వ్యవసాయ కూలీలు, చేతి వృత్తుల వారికి నెలకు రూ. 5 వేలు పెన్షన్ ఇవా ్వలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రైతు బంధును రైతులకు వెంటనే అందించాలన్నారు. ధరణి తప్పిదాలను సరిచేసి పరిష్కరించాలన్నారు. జనవరి 8న హైద్రాబాద్‌లో రైతు, సిఐటియు, వ్యకాసల ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వ హిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వ హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జనవరి 26న దేశవ్యాప్త పిలుపులో భాగంగా ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలోని పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొట్టం యాదయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు సంఘం కార్యదర్శి ఉప్పునూతల వెంక టయ్య, వాషిపాక ముత్తిలింగం, గిరి వెంకటయ్య, మైల సత్తయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

*కనగల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త*

జనవరి 6వ తేదీన జరిగే దేశవ్యాప్త స్కీం వర్కర్ల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత స్కీమ్‌లకు బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ నిరీ ్వర్యానికి కుట్ర చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, వివోఎ, ఫీల్డ్ అసిస్టెంట్‌ల తదితర 72 పథకాలలో పనిచేస్తున్న వారందరినీ కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26 వేలు అందించాలని డిమాండ్ చేస్తూ జనవరి 6న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కీం వర్కర్లంతా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సీ ్కం వర్కర్ల సార్వత్రిక సమ్మె సందర్భంగా మండల, పట్టణ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో



డబ్బికార్ మల్లేష్, ప్రమీల, బాణాల పరిపూర్ణచారి, ఎండి సలీం, నారబోయిన శ్రీనివాస్, దండంపల్లి సత్తయ్య, కానుగు లింగస్వామి, ఏర్పుల యాదయ్య, తిరుపతి రామ్మూర్తి, పెంజెర్ల సైదులు, రొండి శ్రీనివాస్, వంటిపాక వెంకటేశ్వర్లు, అద్దంకి నర్సింహ, ఆదిమళ్ల సుధీర్, పోలే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపి వైద్యుల సేవలు కొనియాడదగినవి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ వైద్యుల సేవలు కొనియాడదగినవని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రూ. 10 లక్షల నిధులతో అద్దంకి బైపాస్ రోడ్డు నుంవడి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘ భవనం వరకు నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం జరిగిన సంఘ వార్షికోత్స వ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తక్షణ వైద్యం అందించి ప్రథమ చికిత్స చేసే ఆర్ఎంపి వైద్యుల సేవలు అమోఘమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించడంలో మీ పాత్ర కీలకమని వారి సేవలను కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని, మీరంతా వృత్తిని లాభాపేక్షతో కాకుండా సేవాభావంతో చూడాలన్నారు. మీ ద్వారా వైద్య సేవలు పొందిన ప్రతి వ్యక్తి వారి జీవితాంతం మిమ్మల్ని గుర్తుంచు కుంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు, జిల్లా అధ్యక్షుడు డిఎన్‌చారి, కౌన్సిలర్ మారగోని భవాని గణేష్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, భోనగిరి దేవేందర్, సంధినేని జనార్ధన్‌రావు, ఆర్ఎంపిలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

*మునుగోడు, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన జీడిమెట్ల మల్లయ్య మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం సహాయనిధి పథకం కోసం ధరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్ర్వఆరం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపర్తి సురేందర్, నెల్లికంటి యాదయ్యల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలిసి లబ్దిదారునికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని, బిఆర్ఎస్ పార్టీ పాలనలోనే ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మొగుదాల శ్యామల సాలయ్యగౌడ్, దోకురి వేణుగోపాల్‌రెడ్డి, కాశయ్య, సైదులు, రమేష్, సూర శంకర్, వసంత్, గోపాల్, పెంటయ్య, మోగదాల పెంటయ్య, సైదులు, రామారావు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*అనంతగిరి, డిసెంబర్ 30 ప్రభాతవార్త*

జనవరి 1న జరగబోవు కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయ వంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జాతీయ రహదారి పక్కన కొమరబండలో గల రాజీవ్ ప్రాంగణంలో జనవరి 1న నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల ఆధ్వర్యంలో జరగబోవు కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గుంటికగూడెం ఇంచార్జి సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం

*నిడమనూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గుంటికగూడెం ఇంచార్జి సర్పంచ్ సరితపై శుక్రవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో అవిశ్వాసం తీరా ్మనం జరిగింది. ఇంచార్జి సర్పంచ్ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు వచ్చిన అభియోగంపై నిర్వహించిన అవిశ్వాస తీరా ్మనంలో మిర్యాలగూడ ఆర్డీవో చెన్నయ్య, డిఎల్‌పివో ప్రతాప్‌నాయక్‌లు హాజరయ్యారు. అధికారుల సమక్షంలో ఇంచార్జి సర్పంచ్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి ఆమెకు అనుకూలంగా ఇద్దరు ఓటు వేశారు. వ్యతిరేకంగా ఆరుగురు సభ్యులు ఓటు వేశారు. గ్రామపంచాయితీ సర్పంచ్‌గా గెలిచిన గన్నెపాక స్వామి గత మూడేళ్ల క్రితం మృతి చెందడంతో ఉపసర్పంచ్‌గా ఉన్న సరితను ఇంచార్జి సర్పంచ్‌గా కొనసాగిస్తున్నారు. అవిశ్వాస తీర్మానం వీగడంతో నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపీవో రామలింగయ్య, కార్యదర్శి సరిత పాల్గొన్నారు.

# బీసీల కుల జనగణన ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

*మునుగోడు, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



బీసీల కుల జనగణన చేపట్టి 52 శాతం జనాభాకు విద్య, ఉద్యోగం, రాజకీయ, ఆర్థిక రంగాల్లో 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి ఆందోజు శంకరాచారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సత్యం ఫంక్షన్ హాల్‌లో బీసీల జనగణన చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై కక్షపూరిత పాలనను మానుకోవాలని సూచించారు. అంతే కాకుండా బహుజనులంతా ఏకమై తమ రాజ్యాన్ని తెచ్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాష్‌గౌడ్, ఏర్పుల అర్జున్, గుండు నాగేందర్, బొట్ట శివ, పల్లేటి వినోద్‌కుమార్, పందుల హరీష్, వంటెపాక ప్రసాద్, బిఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజి పనులకు పట్టణ ప్రజలు సహకరించాలి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



ప్రజల ఆరోగ్య పరిశు భ్రత విషయాల దృష్ట్యా భూగర్భ డ్రైనేజి ఎంతో ఉపయోగకరమని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పానగల్ బైపాస్ వద్ద జరుగుతున్న భూగర్భ డ్రైనేజి పనులను, మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజి పనులను త్వరతగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా నిర్వాహకులకు సూచించారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు ఈ పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేసి త్వరగా పూర్తి చేయించాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి ఎస్‌టిపి వద్ద 20 వేల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, బోయినపల్లి శ్రీనివాస్, మహ్మద్ సమీ, వట్టిపల్లి శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, ఊట్కూరి వెంకటరెడ్డి, డిప్యూటీ ఈఈలు అశోక్, వెంకన్న, ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన పెంచాలి



**నల్లగొండ ప్రతినిధి,30డిసెంబర్,ప్రభాతవార్త:**

సమాచార చట్టం హక్కుపట్ల సామాన్య ప్రజలకు అవగాహన పెంచాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డాక్టర్ గగులోతు శంకర్ నాయక్ అన్నారు. సమాచార హక్కు చట్టంపై నల్లగొండ పట్టణంలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ పాలనలో పారదర్శకత, అధికార యంత్రాంగంలో బాధ్యత,జవాబుదారితనం పెంపొందించుటకు సమాచారహక్కు చట్టం అవసరమన్నారు. ప్రజా ప్రయోజనాలు, శ్రేయస్సు, సంక్షేమం కోసం సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకోవచ్చుని, ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్ని రకాల సంస్థలు సమాచారాన్ని ఇచ్చే బాధ్యత ఉంటుందని , అదేవిదంగా తెలుసుకోవాల్సిన విధి ప్రతి పౌరునిపై



ఉంటుందని అన్నారు. సమాచార హక్కు చట్టం 5(1), 5(2) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సెక్షన్4(1)బి సమాచారాన్ని తప్పనిసరిగా పొందుపరచాలని ఆయన అన్నారు. అదేవిదంగా సమాచార హక్కు 6(1), ప్రకారం ప్రజలు కోరిన సమాచారాన్నిసెక్షన్7(1) ప్రకారం30రోజుల్లో అందించాల్సిన బాధ్యత ఆయా శాఖలఅధికారులపై ఉందని అన్నారు.అలా ఇవ్వని ఎడల అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని,అన్నారు.విశ్వ విద్యాలయంలో ఉన్న మౌలిక వసతులను ఉపయోగించుకుని విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికతో చదవాలని , వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్యం నిర్ణయించుకుని సాధించాలని విద్యార్థులకు సూచించారు. సమాచార హక్కు చట్టం వివిద సెక్షన్‌లపై వివరించారు. ఈ సమావేశంలో ఎంజి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ సిహెచ్ గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కృష్ణారావు, ఉస్మానియా లా కళాశాల శాఖాధిపతి ప్రొ.వెంకటేశ్వర్లు, ఆర్‌డివో జయచంద్రారెడ్డి, వర్క్‌షాప్ ప్రొఫెసర్ అలువాల రవి,పాల్గొన్నారు.

# బిజెపి జెండా దిమ్మె ధ్వంసం

## ధ్వంసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

**తిప్పర్తి,30డిసెంబర్,ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీ అధికార మదంతో,రాబోయే రోజుల్లో తమ పార్టీ తెలంగాణలో రాదని దురాలోచనతో, అధికార అహంకారంతో గురువారం రాత్రి ఇండ్లూరు గ్రామంలో బిజెపి పార్టీ జెండా దిమ్మెను ధ్వంసం చేశారని బిజెపి రాష్ట్ర నాయకుడు మాదగోని శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. శుక్రవారం ధ్వసం అయిన దిమ్మె స్థలాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలలో ఆధరణ తగ్గిపోతుందనిఅన్నారు.బిజెపిపార్టీకి ఆధరణ పెరుగుతుండటంతో చూసి ఓర్వలేక జెండా దిమ్మెను కూల్చిన బిఆర్ఎస్ పార్టీ పిరికి పందలు అని అన్నారు.జరిగిన పరిణామాన్ని దృష్టిలో ఉంచుకుని బిఆర్ఎస్ పార్టీ





నాయకులను,ఎమ్మెల్యేలను ఈ సందర్భంగా హెచ్చరించారు. దౌర్జన్యాలకు ,దాడులకు పాల్పడటంఅనేది అధికారం పోతుందనే భయాన్ని తెలియజేస్తుందని అన్నారు. జెండా దిమ్మెను ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని తిప్పర్తి మండల పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మాజి జిల్లా అధ్యక్షులు వీరెల్లి చంద్రశేఖర్, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్‌రెడ్డి, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు గుండా వినయ్, సీనియర్ నాయకులు మైనం మల్లయ్య, మాజి మండల ప్రధాన కార్యదర్శి పగిడోజు బ్రహ్మచారి, ఇండ్లూరు బూత్ అధ్యక్షులు మామిడి , రాజు, నాగరాజు, కొండూరు శ్రీనివాస్, వడ్డే శ్రీను, పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల,30డిసెంబర్,ప్రభాతవార్త:**

పట్టణానికి చెందిన బొడ్డుపల్లి నరసింహ అనారోగ్యంతో మరణించడంతో ,మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి, 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట వైస్‌చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, సిలువేరు మౌనికశేఖర్, జగిని భిక్షం రెడ్డి, జిట్ట చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్,ఎంజి యూత్ సభ్యులు ఉన్నారు.

# జిల్లా స్థాయి యువజోత్సవాలు

**నల్లగొండ ప్రతినిధి,30డిసెంబర్,ప్రభాతవార్త:**

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నల్లగొండ జిల్లాలో యువజన ఉత్సవాల పోటీలు జనవరి 5న స్థానిక కోమటిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన , క్రీడల అధికారి మక్బుల్ అహ్మద్ ఒకప్రకటనలో తెలిపారు.జానపద నృత్యం,జానపద గీతం, ఉపన్యాసం తదితర పోటీలునిర్వహించబడతాయని ఆసక్తి గల అభ్యర్థులు, కళాకారులు తమ వివిరాలను జనవరి 4వ తేదీన 9866317321నెంబర్‌కు వాట్సప్ ద్వారా తెలపాలని ఆన్నారు.నల్లగొండ జిల్లాకు సంబందించిన కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# బైరి నరేష్‌పై పీడి యాక్ట్ పెట్టాలి

**భువనగిరి టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**



హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా అయ్యప్పస్వామిని, శ్రీరాముడిని అవమానించిన బైరి నరేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసి పిడి యాక్ట్ పెట్టాలని విశ్వహిందూ పరిషత్ ఆద్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సహ కార్యదర్శి తోట భాను ప్రసాద్ మాట్లాడుతూ గతంలో రాజాసింగ్‌పై పెట్టినట్లుగానే బైరి నరేష్‌పై కూడా పీడి యాక్ట్ పెట్టి తెలంగాణ రాష్ట్రం నుండి బహిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాను రవీందర్, కోమోజు మల్లికార్జునచారి, మేకల బాను, పాదరాజు మనోజ్, పూస శ్రీనివాస్, సాల్వేరు వేణు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యువజనోత్సవాలకు ఎంపిక పోటీలు

**యాచారం, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

జాతీయ యువజనోత్సవాలు 2023లో భాగంగా జిల్లా యువజన క్రీడల అధికారి కార్యాలయం వారి ఆధ్వర్యంలో జానపద సంగీతం, జానపద నృత్యం, ఉపన్యాసం, కబడ్డి తదితర అంశాలలో పాల్గొనేందుకు ఈ నెల 3వ తేదీన సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15-29 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన రంగారెడ్డి జిల్లాకు చెందిన యువతీ యువకులు మాత్రమే పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. జిల్లా స్థాయిలో ప్రధమ బహుమతి పొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. అదే విధంగా రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారు జాతీయ స్థాయిలో జరిగే యువజనోత్సవాల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల కళాకారులు తమ బయోడేటాను జనవరి 2వ తేదీ లోపు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో అందజేయాలనా న్నరు.

# నక్కర్త మేడిపల్లి విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ

**యాచారం, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



మండలంలోని నక్కర్త మేడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సత్యసాయి సేవా సమితి, అమెజాన్ కంపెనీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు పౌష్టికాహారం, రాగి జావ, పల్లీ పట్టీలు అందజేశారు. ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పౌష్టికాహారం పంపిణీని పరిశీలించి స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన పౌష్టికాహారం, మద్యాహ్న భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిరెడ్డి, ఉపసర్పంచ్ సత్తమ్మ కృష్ణ, వార్డు సభ్యులు దేంది సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించాలి: ఎంపీడీవో

**యాచారం, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై పాలకవర్గాలు దృష్టిసారించాలని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని నల్లవెల్లి, గడ్డమల్లయ్యగూడ గ్రామాల్లో పర్యటించి గ్రామపంచాయితీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై పంచాయితీ కార్యదర్శులకు ఆమె పలు సూచనలు చేశారు.


# ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల,30డిసెంబర్,ప్రభాతవార్త:**

పట్టణానికి చెందిన బొడ్డుపల్లి నరసింహ అనారోగ్యంతో మరణించడంతో ,మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి, 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట వైస్‌చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, సిలువేరు మౌనికశేఖర్, జగిని భిక్షం రెడ్డి, జిట్ట చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్,ఎంజి యూత్ సభ్యులు ఉన్నారు.

## శబరిమలై బయలుదేరిన అయ్యప్పస్వాములు

**భువనగిరి టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**



మండలంలోని బిఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన 29 మంది అయ్యప్ప స్వామలు మోహన్ గురుస్వామి ఆద్వర్యంలో శుక్రవారం ఇరుముడి కట్టుకుని శబరిమలై బయలుదేరారు. 41 రోజులు స్వామి అయ్యప్ప దీక్షలు అ త్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించి నేడు కేరళకు బయలుదేరి వెళ్లారు. వెళ్లినవారిలో గురుస్వాములు జిన్నా నరిసింహ, రావుల నాగరాజు, ఎడ్ల కొండల్‌రెడ్డి, దంతూరి జహంగీర్, రావుల మహిపాల్, జిన్న ప్రవీణ్, పిన్నం రాజు, జిన్న బాలకృష్ణ, నరేష్, మస్తాన్, ఎడ్ల సుధీర్‌రెడ్డి, నకిరేకంటి పాండు, తదితరులు పాల్గొన్నారు.

## యూనిటి ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

**భువనగిరి టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**




భువనగిరి పట్టణ శివారులోని రాయగిరిలో ఉన్న యూనిటీ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనిటి కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థీ జీవితంలో చదువుతో పాటుగా వినోదాత్మక కార్యక్రమాలు ముఖ్యమని తెలిపారు. ఫ్రెషర్స్‌డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ మాడ్రన్ దుస్తువుల్లో, వివిద నృత్యాలు నిర్వహించి అలరించారు. ఈ కార్యక్రమంలో యూనిటీ కళాశాల డైరెక్టర్ పి.గోవర్దన్‌రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ అంపటి శ్రీనివాస్, ఎమ్మెస్ సరిత, ఉపాద్యాయులు ఎండి.ఇస్మాయిల్, ఎస్.అమర్నాథ్, పి.నాగరాజు, ఇమ్మడి రాజీవ్, ఆర్.పృథ్వీరాజ్, బండ మహేష్, ఏ.ప్రియాంక, ఏం.చైతన్య, వి.పావని, జి.శిరీష, సలేహ నయీం, ఎం.నందిని, ఎవో సునిత, రవీందర్, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భువనగిరి టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**



భారత విద్యార్థి ఫెడరేషన్ భువనగిరి పట్టణ కమిటి ఆద్వర్యంలో 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వాగ్దేవి జూనియర్ కళాశాలలో నిర్వహించగా ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి చింతల శివ మాట్లాడుతూ కేరళ రాజధాని తిరువనంతపురం డమ్ డమ్ అనే నగరంలో నలుగురు విద్యార్థుల చేత ఏర్పడి ఈరోజు దేశావాప్యంగా విస్తరించి విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. అధ్యయనం, పోరాటం అనే నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో నడుస్తున్నందని తెలిపారు. దేశంలో 50లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందన్నారు. రానున్న కాలంలో బలమైన విద్యార్థి పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు ఈర్ల కార్తీక్, నాయకులు నిలిగొండ శివ, జక్కుల శివ, నిలిగొండ సాయి, చింతల శ్రవణ్, అజయ్, ఎంబడి సాయినాథ్, సిరికొండ కావ్య, తుపాకుల భవాణి, శ్రావణి, సంధ్య పాల్గొన్నారు.

## విగ్రహాలను నగర నడిసెంటర్‌లో ఏర్పాటు చేయాలి

**భువనగిరి టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలను నగర నడిసెంటర్‌లో నిర్మించి సుందరీకరణ చేయాలని దళిత ఐక్య వేధిక అధ్యక్షులు బట్టు రాంచంద్రయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం దళిత,గిరిజన సంఘాల ముఖ్య కార్యకర్త సమాశవేశం బాబు జగ్జీవన్‌రాం భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలను నడిసెంటర్‌లో ఏర్పాటు చేసి వాటి చుట్టూ సుందరీకరించాలన్నారు. అదేవిధంగా బాబు జగ్జీవన్‌రాం భవన్‌లో రోడ్డు పనులు ఆపివేసిన వారిపై చర్యలు తీసుకుని తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ, పడిగెల రేణుక ప్రదీప్ నాయకులు బర్రె సుదర్శన్, సిర్పంగ శివలింగం, బానోతు బాస్కర్ నాయక్, అన్నంపట్ల కృష్ణచ కొల్లూరి హరీష్, దాసరి మదు, ఇటుకల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**భువనగిరి టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**



పట్టణంలోని బీచ్‌మహెల్లా స్కూల్ వాచ్మెన్‌గా పనిచేస్తున్న ఒరిస్సా వాసి అనారోగ్య కారణాలతో చనిపోవడంతో స్థానిక కౌన్సిలర్ పచ్చాల హేమలత జగన్మోహన్, మాజి కోఆప్షన్ సభ్యులు ముల్లానిషా మృతుని కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.12500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## బాసాన్‌పల్లిలో పౌర హక్కుల దినోత్సవం

**గుండాల, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

మండలంలోని మసాన్‌పల్లి గ్రామంలో శుక్రవారం ఫౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ జ్యోతి మాట్లాడుతూ కుల వివక్షత ఎదురు కాకుండా అందరూ సోధర భావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసులు, ఆర్ఐ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి కెమిడి అనితారవికుమార్, పంచాయతీ కార్యదర్శి బాలలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బైరి నరేష్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**గుండాల, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

అయ్యప్పమాల దరించిన అయ్యప్పస్వాములను ఉద్దేశించి కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన బైరీ నరేష్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శు క్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఉపవాస దీక్షలతో మాలలు ధరించి పూ జలు చేస్తున్న అ ప్ప య్యస్వాములను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన నరేష్‌పై చర్యలు తీసుకోవాలని స్థానిక అయ్యప్పస్వాములు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు మరాఠి బీరప్ప, ఆవుల కొండయ్య, నక్క శివశంకర్, ఆవుల సాయిప్రసాద్, స్వామి, మహేందర్, ఆవుల శంకర్, ఆవుల శ్రీనివాస్, శేఖర్‌పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులతో శుభాకాంక్షలు తెలపండి

**భువనగిరి టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

నూతన సంవత్సరం సందర్భంగా తనను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే అధికారులు, ఇతరులు స్వీట్లు, పూల బొకేలతో కాకుండా విద్యార్థులకు ఉపయోగపడే నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, స్టేషనరీ వంటి వస్తువులు, హాస్టల్ విద్యార్థులకు ఉపయోగపడే సింగిల్ బెడ్ షీట్స్, సింగిల్ టవల్ స రూపంలో అందజేయవలిసిందిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నేడొక ప్రకటనలో కోరారు.

## హీరాబెన్‌జికి ఘన నివాళి

**భువనగిరి టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**




భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్‌రావు ఆద్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి తల్లి హీరాబెన్ దామోదర్‌దాస్‌మోడి మృతికి నివాళులర్పిస్తూ స్థానిక వినాయక చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు పాశం బాస్కర్, జిట్టా బాలకృష్ణరెడ్డిలు మాట్లాడుతూ దేశానికి ఒక గొప్ప నాయకున్ని అందించిన మహనీయురాలు హిరాబెన్‌జి అన్నారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టి రవీందర్, కర్నాటి దానంజయ్య, వేముల అశోక్, దాసరి మలేశం, నర్ల నర్సింగ్‌రావు, యువ మోర్చ నాయకులు పట్న కపిల్, దయియ్యాల కుమారస్వామి, కనుకుంట్ల రమేష్, బిజెపి నాయకులు కుమ్మరి మల్లేశ్, కడరి కృష్ణ, ఏసిరెడ్డి, రాజేందర్ రెడ్డి, కొలిచెలిమ మల్లుకార్జున్, దిలీప్, శ్రీనివాస్ తెలిజీరి, శివలింగం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బైరి నరేష్ వ్యాఖ్యలకు నిరసనగా అయ్యప్పస్వాముల ధర్నా

**భువనగిరి టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**




హుందు దేవుళ్ల, అయ్యప్పసామిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసి పిడి యాక్ట పెట్టాలని డివిఆర్ అయ్యప్ప సేవాసమితి ఆద్వర్యంలో శుక్రవారం స్థానిక వినాయక్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ర్యాలీగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి బైరి నరేష్‌పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో విప్వపూర గురుస్వామి, ఎన్‌బిడి గురుస్వామి, ఎర్రోజు రాజు, నాని, మోహన్, రాము, నరేష్, నాగు నరేష్, చందు, విజయ్, పవన్, నాగరాజు, మహేష్, రామరాజు, సిద్దగోని సుదకర్, ఇతర స్వాములు .బాను, గౌతమ్ ఉన్నారు.

## బైరినరేష్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**బీబీనగర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

హిందువుల ఆరాద్యదైవంగా భావించే శివుడు, విష్ణుమూర్తి, అయ్యవ్వస్వాములపై అసభ్య పదజాలం వాడిన బైరీ నరేష్‌పై పీడి యాక్ట్ పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందని అయ్యప్పభక్తులు శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రాజమేల్లశ్, గాండ్ల రవి, శ్రీరాంగౌడ్, అనీల్‌రెడ్డి, కృష్ణ తదితరులు ఉన్నారు.



# నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్ష

*భువనగిరి టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :*

2016 మే నెలలో మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో రాత్రి సుమారు 9 గంటల సమయంలో కిరాణ దుకాణం నిర్వహిస్తూ ఒంటరిగా ఉన్న ఒక మహిళను అతికిరాతకంగా గొంతు నులిమి హత్యచేసి ఆమె నగలను కాజేసిన నేరస్తుడు బాషపాక బాబుకు భువనగిరి మొదటి జిల్లా అదనపు కోర్టు జడ్జి మారుతిదేవి పూర్తిస్థాయి విచారణ అనంతరం యావజ్జీవ కారాగార శిక్ష మరియు రూ.2000 జరిమానా విధించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ఉన్న స్థితిలో ఈ కేసు ధర్యాప్తును చేపట్టిన అప్పటి రామన్నపేట సిఐ ఎం.శ్రీధర్‌రెడ్డి తనదైన శైలిలో కేసును పరిశోధించి కొన్ని క్లిష్టమైన సాంకేతిక ఆధారాలను సేకరించి నేరస్తుడు బాషబాబుతోపాటు మరొక వ్యక్తిని నేరం చేసినేట్లుగా భావించి అరెస్టు చేసి కోర్టుకు పంపడం జరిగింది. ఆ తదుపరి ఇట్టి కేసులో సేకరించిన సాంకేతిక ఆదారాలను శాస్త్రీయంగా విశ్లేశించి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా అన్ని రకాల ఆధారాలతో కోర్టు ముందు వివరణాత్మక అభియోగపత్రాన్ని దాఖలు చేశారు. దానిని పరిగణలోకి తీసుకున్న కోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టి బాధిత మహిళను బాషాపక బాబు నగలకొరకు హత్య చేసినట్లుగా నిర్ధారించి యావజ్జీవ కారాగార శిక్షణు ఖరారు చేసింది. ఈ సందర్భంగా కోర్టు దర్యాప్తు విదానాన్ని కొనియాడుతూ దర్యాప్తు జరిపిన ప్రస్తుతం ఐటిసెల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న శ్రీధర్‌రెడ్డిని, సిఐ ఎన్.శ్రీనివాస్, శివరామిరెడ్డిలను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జమీల్, కోర్టు లైజన్ అధికారి శంకర్‌లను రాచకొండ కమీషనర్ మహేష్ భగవత్, అదనపు కమీషనర్ జి.సుధీర్‌బాబు, భువనగిరి డిసిపి నారాయణరెడ్డిలు అభినందించారు



# మెరుగైన సేవలు అందించేందుకు దృష్టిసారించాలి

*గుండాల, డిసెంబర్ 30 ప్రభాతవార్త :*

సమయ పాలన పాలన పాటించి పాడి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు దృష్టిసారించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ కృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన గుండాల పశు వైద్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పశువైద్యశాఖ ఆద్వర్యంలో పాడి రైతులకు సకాలంలో వైద్యసేవలు అందించేందుకు సిబ్బంది తోడ్పడుతున్నారాన్నరు. మొక్కుబడిగా విధులు నిర్వహిస్తే బాధ్యులు ఏస్థాయిలో ఉన్నా ఉపేక్షించబోమన్నారు. రైతులు, జీవాల కాపరులు అందుబాటులో ఉన్న పశువైద్య శాఖ సిబ్బంది సేవలను వినియోగించుకుని పాడి సంపదకు మెరుగైన వైద్యసేవలు పొందాలన్నారు.



ఆయన వెంట పశు వైద్యాధికారులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ యాకూబ్, జేవిఓ రాజు, గోపాలమిత్ర జిల్లాప్రతినిధి వంగూరి గోవిందు పాల్గొన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణి

*గుండాల, డిసెంబర్ 30 ప్రభాతవార్త :*

మండలంలోని సీతారాంపురం గ్రామంలో వనం పోచమ్మ, జోగు సోమయ్య, మలిపెద్ది రాందయాకర్‌రెడ్డిలకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సీనియర్ బిఆర్‌ఎస్ నాయకులు కోలకొండ రాములు మాట్లాడుతూ ఆపద కాలంలో నిరుపేదలను అక్కున చేర్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లిపెద్ది మాధవరెడ్డి, ఆశయ్య, పాలడుగు మల్లేశం, మల్లెపాక సురేష్, ఏనుగు సోమయ్య, రవి, మల్లారెడ్డి, రవి తదితరులు పాల్గొనగా అనంతారం గ్రామంలో బొంగు సోమయ్యకు సిఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.5000 చెక్కును అందజేశారు. ఈ



కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి బొంగు శ్రీశైలం యాదవ్, నాయకులు తుమ్మ చిన్నపురెడ్డి, బాశెట్టి యాదగిరి, నర్సింహులు, వీరస్వామి, అమీద్, రషీద్, అయోధ్య, ఉప్పలయ్య, సాగర్, ఇస్మాయిల్, నవీన్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నార

# అభివృద్ధి పనులు సత్వరమే పూర్తిచేయలి

*గుండాల, డిసెంబర్ 30 ప్రభాతవార్త :*

మనఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్ అన్నారు. మండలంలోని పెద్దపడిశాల, గుండాల పాఠశాలలను సందర్శించి మనఊరు మనబడి కార్యక్రమంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన కొనసాగేలా ప్రభుత్వం పాఠశాలలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసు ్తందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో



ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసులు, ఉపసర్పంచ్ బందెల ప్రమోద్, సిఆర్‌పి దేవనబోయిన లింగయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరిజ్ఞానంతో పాటాలు చెప్పాలి

*బొమ్మలరామారం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :*

విద్యార్థులకు ఉపాధ్యాయులు పరిజ్ఞానంతో విద్యాబోధన చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్ హైస్కూల్‌లో నిర్వహించిన టిఎల్‌ఎం సదస్సును ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన పరికరాలతో విద్య బోధించడం వల్ల పాఠ్యాంశంలోని సారాంశాన్ని పూర్తిగా అర్దమవుతుందని ఆమె అన్నారు. ఉపాధ్యాయులు తాము భోదించే విధానాన్ని పక్కనున్న ఉపాధ్యాయులకు తెలపాలని ఆమె అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు ఎలా బోధిస్తారో ఒక సదస్సు ద్వారా నిర్వహించిన స్టాల్‌ను ఆమె పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ నారాయణరెడ్డి, ఎంపిపి చిమ్ముల సుదీర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, ఉపసర్పంచ్ జూపల్లి భరత్, ఎంఈఓ కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బైరి నరేష్‌పై పీడి యాక్ట్ వేయాలి

*బొమ్మలరామారం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :*

అయ్యప్పస్వాములపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పోలీసులు పీడి యాక్ట్ వేయాలని బొమ్మలరామారం మండల కేంద్ర అయ్యప్పస్వాములు డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ నిష్టతో అయ్యప్పమాల వేసి 48 రోజులు దీక్ష చేస్తామాని, హిందూ మతాలపై అయ్యప్పస్వామిపై దూషనాలు చేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రాంపల్లి మహేష్‌గౌడ్, బేతాల లక్ష్మణ్, విశ్వనాథ్, జూపల్లి విజయరాములు, బండి రాజు, గోపిచారి, నవీన్, బాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రసాయన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

*బీబీనగర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :*




మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలోగల ఆస్టర్ ఇండస్ట్రీస్, అజంతా కెమికల్ పరిశ్రమలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు రాష్ట్ర కార్యదర్శి నీతుకుమారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కొండమడుగు కాలుష్య నిర్మూలన సమితి నాయకులు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా రహస్యంగా పరిశ్రమలు నడుతుపున్న యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకు బాస్కర్ గౌడ్, చింతల సుదర్శన్‌రెడ్డి, భువనగిరి స్వామిగౌడ్, ఎర్కల శ్రీనివాస్ గౌడ్, దేశం ముత్యాలు, ఊటికొండ రాజు, గొరిగె మహేష్, దండెం ప్రభాకర్, దొడ్డి జంగయ్య, ఎట్టెయ్య, జహంగీర్, అఫ్రోజ్ అలీ, మూల స్వామి, శ్రీరాములు, బాల్‌రాజు, బాల్‌నర్సింహ, ప్రకాష్, అంజనేయులు, అప్పదాస్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌కు రాజినామ టిఆర్‌ఎస్‌లో చేరిక

*మోత్కూర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :*

మోత్కూర్ మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజినామ చేసి బిఆర్‌ఎస్ పార్టీ



జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణరెడ్డి సమక్ష్యంలో శనివారం పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి రాజినామ చేసిన ముక్కెర్ల మల్లేశ్, జిట్ట ప్రసాద్, కటిగల్ల శేఖర్, జిట్ట నవీన్, గనగాని శివ, వల్లపు నరేష్, మల్లేపూల సోమయ్య, ముక్కెర్ల వర్దన్ తదితరులు బిఆర్‌ఎస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్శితులై తుంగతుర్తి నియోజకవర్గంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్శితులై పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బండి వెంకటేశ్, ప్రదాన కార్యదర్శి ఎలుగు యాదయ్య, వార్డు సభ్యులు గనగాని యాదగిరి, బిఆర్‌ఎస్ నాయకులు ఎలుగు సోమయ్య, గుండు యాదయ్య, కనెన్నబోయిన సత్తయ్య, మామిడి వెంకటేశ్, కొంపల్లి రవి, గనగాని రమేష్, ఉపెందర్ పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్‌రూం ఇండ్లపై గ్రామసభ

*బీబీనగర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :*

బీబీనగర్ మండల కేంద్రంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణిపై శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తహశీల్దార్ అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీవాణి, స్థానిక సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇల్లు, వర్క్‌షడ్ నిర్మాణానికి 5 లక్షలు మంజూ చేయాలి

మోత్కూర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

చేనేత కార్మికులకు ఇంటి నిర్మాణానికి, వర్క్‌షడ్ల నిర్మాణానికి రా ష్ట్రప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేయాలని చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మోత్కూర్ తహశీల్దార్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు మాట్లాడుతూ రోజు పనిచేసే కార్మికులకు పొట్టగడవని పరిస్థితి ఉందని చేనేత కార్మికులకు ఇంటి స్థలంలేక అద్దె ఎంట్లో ఉంటూ మాస్టర్ వీవర్స్ వద్ద షడ్లలో పనిచేస్తూ దుర్భర జీవితం అనుభవిస్తున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. అలాంటి చేనేత కార్మికులకు మొగ్గం వేసుకోవడానికి వర్క్‌షడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.30 వేల చొప్పున చేనేతబంధు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చేనేతపై కేంద్రప్రభుత్వం విధించిన జిఎస్‌టిని



పూర్తిగా రద్దుచేసి చేనేత సంక్షేమబోర్డును పునరుద్దరించాలని కోరారు. చేనేత సహకార సంఘం మాజి అధ్యక్షులు జల్ల నాందేవ్, చేనేత నాయకులు చింతకింది సోమరాజు, వడ్డెపల్లి లక్ష్మణ్, కస్తూరి సంజీవ పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు అన్నదానం

ఖచిట్యాల రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన 30 మంది అయ్యప్ప స్వామి మాలధారులు మ ండల కాలం పూర్తి చేసి శుక్రవారం శబరిమలైకు పయనమయ్యారు. స్థానిక రా మ లి ం గేశ్వరస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని స్వాములు ఇరుముడులు కట్టుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు అయ్యప్ప దీక్షాపరులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆ సంఘం జిల్లా శారీరక ప్రముఖ్ మామిడి శ్రవణ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. దేశంలో విపత్కర



సంగటనలు జరిగినప్పుడు సంఘ్ సభ్యులు సేవ చేయడానికి నిరంతరం ముందుంటారని తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా అయ్యప్పదీక్ష తీసుకునే భక్తులు సమాన కోణంలో ఉండడం హిందూ సమాజాన్ని మరింత సంఘటితం చేస్తుందన్నారు. ప్రతి ఏటా స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దీక్షాపరులు కోయగూర లింగస్వామి, పగిళ్ల భిక్షం, అనంతుల నర్సింహ, దోర్నాల కృష్ణ, ఆకుల కిరణ్‌కుమార్, నర్సింగ్ రాజు, గరిషె శేఖర్, కాసు గణేష్, నమ్ముల శ్రీకాంత్, కోయగూర రఘు, స ంఘ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు

చిట్యాల రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని వెలిమినేడు గ్రామంలో శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఘణంగడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండాను మండల ఉపాధ్యక్షులు గోలి సాయికిరణ్ ఎగురవేశారు. ఈ వేడుకలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. 1970లో కేరళ రాష్ట్రంలో ఏర్పాటైన ఎస్ఎఫ్ఐ నాటి నుండి నేటి వరకరు విద్యారంగ సమస్యల పట్ల సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా నిలిచిందన్నారు. నూతన జాతీయ విద్యావిధానం వల్ల పేద, మద్యతరగతి, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు ఉండే విధంగా విద్య ఉండాలని, అందరికీ విద్య, ఉపాధి కోసం ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ మండల కార్యదర్శి పంది నరేష్, దేశబోయిన లింగస్వామి, దేశబోయిన నర్సింహ, ఆరూరి నర్సింహ, ఎస్ఎఫ్ఐ గ్రామశాఖ నాయకులు కూరాకుల బాలు, పవన్, అంతటి ఆదిప్రకాష్, గుర్రం అరుణ్, శ్రీశాంత్, విష్ణు, శివశంకర్, గుండెబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

మోటకొండూర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :



మండల పరిధిలోని దిలావర్‌పూర్, ఇక్కుర్తి, మాటూరు, అమ్మనబోలు, తెర్యాల, చామపూర్, చందెపల్లి, వర్టూరు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి లబ్దిదారులకు శుక్రవారం కళ్యాణలక్ష్మి చెక్కులను జెడ్పిటిసి పల్ల వెంకట్‌రెడ్డి, ఎంపిపి పైళ్ళ ఇంధిరా సత్యనారాయణరెడ్డి ఆద్వర్యంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఇల్లందుల మల్లేశ్, ఎంపిటిసి జ్యోతిలక్ష్మి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, కోఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, సర్పంచ్‌లు స్వప్న సైలాబ్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గీస కృష్ణంరాజు, పైళ్ల పాండురంగారెడ్డి, స్వామి, మల్లేశ్, బాస్కర్, రాందాస్, శ్రీనివాస్ చారి, ఎల్లయ్య, విఆర్ఏలు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భిక్షం మృతికి మాజీ ఎమ్మెల్యే వేముల నివాళి

చిట్యాల రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు తెల్సూరు భిక్షం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతి తెలిపారు. యాదవ సంఘానికి 25 ఏళ్లుగా అధ్యక్షుడిగా పనిచేశారని, ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, బట్టు అయిలేష్ యాదవ్, తెల్సూరు సైదులు, తోటకూరి బాలమల్లు, ఈరటి చిన్న యాదయ్య, అవిశెట్టి శంకరయ్య, మాజీ ఎంపిటిసి నెల్లికంటి నర్సింహ, మెట్టు నర్సింహ, గంట్ల పుల్లారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్ధిక చేయూత

చిట్యాల రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త



తమతో పాటు కలిసి చదువుకున్న బాల్య స్నేహితుడు రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబానికి చేతనైన సాయం అందించేందుకు స్నేహితులు ముందుకు వచ్చారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన దొడ్డి రాజేష్ ఇటీవల మృతి చెందాడు. దీంతో అతనితో కలిసి చదువుకున్న అదే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2013-14 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. వారంతా కలిసి సేకరించిన రూ. 15 వేల నగదును శుక్రవారం రాజేష్ తల్లిదండ్రులకు ఆర్ధిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు కాటం గణేష్, యాట వేణు, గోపగోని కార్తీక్, ఈరటి రామకృష్ణ, సాగర్ల నరేష్, డాకూరి రామలింగం, ఆమనగంటి శ్రీకాంత్, నీలకంఠం రాజు, మధు, తెలుసూరి శ్రీకాంత్, నూతి చిన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

మర్రిగూడెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త




టిఎస్ యుటిఎఫ్ సంఘ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షురాలు పులిపాటి పరమేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం సత్వరమే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టి పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను వచ్చే విద్యా సంవత్సరం నాటికి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గురువారావు, ప్రధానోపాధ్యాయులు భిక్షమయ్య, బిట్టు శ్రీనివాస్, పోలె లింగయ్య, సంఘ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, యాదయ్య, దీవంత, చినజంగయ్య, అంజయ్య, శ్రీనయ్య, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి శేపూరి ఆర్ధిక సహాయం

చిట్యాల రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన దొడ్డి తిరుమలయ్య కుమారుడు రాజేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు, కౌని ్సలర్, మాజీ జడ్పీటీసి శేపూరి రవీందర్ గ్రామంలోని మృతుని నివాసానికి వెళ్లి రాకేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు ఆర్ధిక సాయంగా అందజేశారు. ఆయన వెంట నాయకులు గంజి గోవర్ధన్, ఇమ్మడి విజయ్, దినేష్, గుండెబోయిన నర్సింహ, నాగాచారి, పున్నా విష్ణు, మర్రి హరీష్, బూత్ కన్వీనర్లు తదితరులు ఉన్నారు.

# డిండి ప్రాజెక్టులోకి దూకి మహిళ ఆత్మహత్య

## వ్యాపారంలో నష్టాలు రావడమే కారణం
## మృతురాలు హైద్రాబాద్ వాసిగా గుర్తింపు

*డిండి, డిసెంబర్ 30 ప్రభాతవార్త*

ఓవైపు వ్యాపారంలో నష్టాలు.. మరోవైపు అప్పులు ఇచ్చిన వారు డబ్బులకొరకు అడుగుతుండటంతో మనస్థాపంతో డిండి ప్రాజెక్టులో దూకి హైద్రాబాద్‌కు చెందిన ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడటం విషాదంగా మారింది. ఇందుకు సంబంధించి డిండి ఎస్ఐ సురేష్ అందించిన వివరాల ప్రకారం హైద్రాబాద్‌లోని చత్రినాకకు చెందిన మెట్టు సునీత(34) హైద్రాబాద్‌లో చేపల మార్కెట్‌లో చేపల వ్యాపారం చేస్తుంది. కాగా వ్యాపారంలో నష్టాలు రావడం, వ్యాపారానికై తెచ్చిన డబ్బులకు వడ్డీలు పెరగడం, ఇచ్చిన వారు డబ్బులకొరకు అడుగుతుండటంతో ఎటూ పోలుపోక తాను మార్కెట్‌కు వెళ్తున్నాని చెప్పి హైద్రాబాద్‌నుంచి శ్రీశైలం జాతీయరహదారి వెంబడి ఉన్న డిండికి చేరుకుంది. అక్కడే వున్న డిండి ప్రాజెక్టు వద్దకు చేరుకుని శుక్రవారం మధ్యాహ్న సమయంలో భర్త నారాయణకు ఫోన్‌చేసి తాను డిండి ప్రాజెక్టులో దూకి ఆత్మహత్యకు పాల్పడుతున్నానని, తన కోసం వెతకవద్దని చెప్పి ఫోన్ అక్కడే పెట్టేసి పాదరక్షాలను వదిలి ప్రాజెక్టులోకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. అటుగా వెళ్తున్న స్థానికులు నీటిలో శవం తేలి ఉండటాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రంగంలో దూకిన పోలీసులు ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో అక్కడే వున్న మృతురాలి ఫోన్‌ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు అక్కడకు చేరుకుని మృతురాలు సునీతగా నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం దేవరకొండలోని ఏరియా ఆసుపత్రికి తరలించి పంచనామా అనంతరం కుటుంబసభ్యులకు అందజేశారు. ఈమేరకు మృతురాలి భర్త నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు డిండి ఎస్ఐ సురేష్ తెలిపారు.



## హిందూ దేవుళ్లను కించపర్చితే ఊరుకునేదిలేదు

### దేవరకొండ బిజెపి అసెంబ్లీ కన్వీనర్

*డిండి, డిసెంబర్ 30 ప్రభాతవార్త*

హిందూ దేవతలను కించపర్చితే ఊరుకునేదిలేదని బిజెపి దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ఎ.టి.కృష్ణ హెచ్చరించారు. ఈమేరకు శుక్రవారం ఆయన డిండిలో విలేకరులతో మాట్లాడుతూ హిందువులను కించపరిచే విధంగా, అయ్యప్పస్వామిని,హిందూ దేవుళ్లను చేసిన బైరు నరేష్ అనే నీచుడినిపైన పీడీయాక్ట్ నమోదు చేయాలని చేయాలని ఎటి కృష్ణ డిమాండ్ చేశారు.బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌గారి వజ్రోత్సవసభ అని నిర్వహించి నాస్తికులం అని చెబుతూ హిందువుల ఆరాధ్య దైవం కలియుగ దైవంగా భావించే హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామిని అవహేళన చేస్తూ హిందూ దేవుళ్ళని కించపరుస్తూ హిందూ ధర్మాన్ని కించపరుస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా వ్యాఖ్యాలు చేసిన బైరు నరేష్ అనే మూర్ఖుని వాడితోపాటు పక్కనున్న వాళ్లంతా దానిని ఖండించకుండా వెకిలి నవ్వులు నవ్వుతూ సునకానందం పొందుతున్నారన్నారు. మెజార్టీ హిందువుల మనోభావాలు దెబ్బతీసిన బైరు నరేష్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర స్థాయిలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్ 8వ స్థానం

*తిరుమలగిరి సాగర్, డిసెంబరు 30, ప్రభాతవార్త:*

నేర పరిశోధన, ప్రమాద నివారణ, అవగాహన కార్యక్రమాల ఏర్పాటు కేసుల చెదనలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్ రాష్ట్రస్థాయిలో 8వ స్థానం, జిల్లా స్థాయిలో 2వ స్థానం దక్కినట్లు ఎస్ఐ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా స్టేషన్‌ల పనితీరుపై ప్రభుత్వం చేపట్టిన సర్వేలలో తిరుమలగిరిసాగర్ పోలీస్ స్టేషన్ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందినట్లు ఎస్ఐ తెలిపారు. కేసుల నమోదును బట్టి మూడు కేటగిరిలుగా విభజించి సర్వే చేపట్టినట్లు పేర్కొన్నారు. మొదటి కేటగిరి నుంచి తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌కు 68.92 సో ్కర్ లభించింది. పరిశుభత్రలు, నేర పరిశోధన అవగాహన కార్యక్రమాల ఏర్పాటు కేసుల చెదనలో ముందంజలో ఉందన్నారు. కేటగిరిలో వచ్చిన స్కోర్ అధారంగా రాష్ట్రస్థాయిలో 8వ స్థానం, జిల్లా స్థాయిలో 2వ స్థానం దక్కడం స్టేషన్ సిబ్బంది, ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉండడం వల్లనే సాధ్యమైందన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

*హుజూర్‌నగర్ డిసెంబర్ 30 ప్రభాతవార్త*

పట్టణంలో ఓపెన్ ఐస్ సొసైటి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం శుక్రవారం కా ్యలెండర్‌ను ఆర్డీవో కె.వెంకారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సదర్భంగా ఓపెన్ ఐస్ సొసైటి ప్రదాన కార్యదర్శి సులువశ్రీను ఆర్డీవో ఆఫీస్‌లో ఆర్డీవోకు, ఆఫీస్‌లో పని చేస్తున్న సిబ్బందికి సొసైటి చేసిన కార్యక్రమాలను వివరించడం జరిగి ంది. సొసైటిని 2017 అక్టోబర్ 30న స్థాపించడం జరిగిందని, గత ఐదు సంవత్సరాలలో అనేక మందికి ఎన్నో సేవలందించామన్నారు. కరోనా సమయంలో ఎన్నో సేవలందించామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రాతపుస్తకాలు, స్టేషనరీ సామాగ్రి, క్రీడా పరికరాలను అందించామని, ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతిలో ప్రతిభ చూపించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేసామని, 70మందికిపైగా పోస్టాఫీస్‌లో సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను సంస్థ



తరపుననే మొదటి ప్రారంభ రుసుము చెల్లించి ఖాతాలుప్రారంభించా మని తెలిపారు. అనంతరం ఆర్డీవో వెంకారెడ్డి వారు అందించిన సేవలకు ఓపెన్ ఐస్ సొసైటి సభ్యులనుఅభినంది ంచడం జరిగింది. ఈ కార్య క్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చడపంగు రాజశేఖర్, సొసైటి సభ్యులు మట్టపల్లి రవీ ందర్, రణబోతు శ్రీనివాసరెడ్డి, సులువ చందు, వల్లపుదాసు కృష్ణ, రామిశెట్టి శ్రీనివాస్, కొమ్ముముత్తిలింగం, శివ కుమార్, యువరాజు, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొనా ్నరు.

## రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా 7వ స్థానంలో వాడపల్లి పోలీస్‌స్టేషన్

*దామరచర్ల డిసెంబర్ 30 ప్రభాతవార్త*

రాష్ట్రంలో పోలీసుల సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రవేశపెట్టిన ప్రతిభ పోటీలలో పోలీస్ విభజనఅంశాలలో 3వ కేటగిరిలో వాడపల్లి పోలీస్‌స్టేషన్ రాష్ట్రస్థాయిలో 7వ స్థానం పొందినట్లు వాడపల్లి ఎస్ఐ మామిడిరవికుమార్ శుక్రవారం తెలిపారు.




రాష్ట్రస్థాయిలో పోలీసుల పనితీరుపై 5 కేటగిరిలలో ఉత్తమ పోలీస్‌స్టేషన్‌ను ఎంపిక చేయడం జరిగిందని, స్టేషన్‌లో పోలీసులు కనబరిచిన పనితీరు, కేసు ముందస్తు చర్యలు, నిర్భంద కేసుల చేదన, 100 నెంబర్ దయల్‌కు స్పందించిన తీరు, ఫిరా ్యదుల స్వీకరణ, పౌరులప్రజాభిప్రాయాలు, స్టేషన్ అహ్లాదక రమైన వాతావరణం అనే వర్టికల్ విభాగాలలో రా ష్ట్రవా ్యప్తంగా సర్వే నిర్వహించి ఉత్తమ స్టేషన్‌గా ఎంపిక చేశారని స్టేషన్ విధులలో సహకారమందించిన సిబ్బందికి, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట సిబ్బంది నాగిరెడ్డి, అనిల్, సైదులు, భాస్కర్, పద్మ తదితరులున్నారు.



## గత ఎజెండాలోని అంశాలను వెంటనే అమలు చేయాలి

*కోదాడ రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త*

పురపాలక సంఘంలో శుక్రవారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా ప్రధానంగా గత మున్సిపల్ సర ్వసభ్య సమావేశంలో ఎజెండాలో తీర్మానించిన పలు అంశాలను ఇప్పటి వరకు అమలు చేయలేదని, ఇప్పటికైనా వాటిని అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. కేవలం తీర్మానాలు మాత్రమే జరుగుతున్నాయని, అధికారులకు అవసరమైన పనులను వెంటనే అమలు పరుసు ్తన్నారనిన ప్రజా అవసరాలకు సంబంధించిన పనుల విషయంలో మాత్రం జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా గత ఎజెండాలోని పలు అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా 90 మంది కాంట్రాక్టు పద్ధతిని నియమించిన కామాటీల జీతభత్యాలను తక్షణమే ఇవ్వాలన్నారు. కోదాడ మున్సిపాలిటీలో కొందరు అధికారులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఒక అధికారితో వారం, పది రోజుల పాటు ఒక కామాటీ తిరిగితే జవాన్‌గా అవచ్చని, అవసరమైతే ఆ అధికారి జవాన్ నుండి బిల్ కలెక్టర్‌గా కూడా ప్రమోషన్ ఇస్తాడని ఇదంతా ఆ అధికారికి ముట్టజెప్పే డబ్బును బట్టి ఉంటుందని ఆరోపిస్తూ ఆ అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు కలకొండ శ్రీనివాస్, గంధం యాదగిరి, షాబుద్దీన్, కర్రి శివ సుబ్బారావు, కొల్లా ప్రసన్న కోటిరెడ్డి, లెంకల రమాదేవి నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

*తిరుమలగిరి సాగర్, డిసెంబరు 30, ప్రభాతవార్త:*



శాంతియువ వాతావరణంలో డిసెంబరు 31 వేడుకలు జరుపుకోవాలని తిరుమలగిరిసాగర్ ఎస్ఐ బాబు అన్నారు. శుక్రవారం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. మద్యం దుకాణాలు, వైన్‌షాపులు, బార్లు, రెస్టారెంట్లు ప్రభుత్వం అనుమతించిన సమయపాలన పాటించాలన్నారు. 31వ తేది రాత్రి 10 గంటల నుంచి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో 31వ వేడుకలు జరుపుకోవాలని ఎస్ఐ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## రాష్ట్ర స్థాయిలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్ 8వ స్థానం

*తిరుమలగిరి సాగర్, డిసెంబరు 30, ప్రభాతవార్త:*

నేర పరిశోధన, ప్రమాద నివారణ, అవగాహన కార్యక్రమాల ఏర్పాటు కేసుల చెదనలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్ రాష్ట్రస్థాయిలో 8వ స్థానం, జిల్లా స్థాయిలో 2వ స్థానం దక్కినట్లు ఎస్ఐ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా స్టేషన్‌ల పనితీరుపై ప్రభుత్వం చేపట్టిన సర్వేలలో తిరుమలగిరిసాగర్ పోలీస్ స్టేషన్ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందినట్లు ఎస్ఐ తెలిపారు. కేసుల నమోదును బట్టి మూడు కేటగిరిలుగా విభజించి సర్వే చేపట్టినట్లు పేర్కొన్నారు. మొదటి కేటగిరి నుంచి తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌కు 68.92 సో ్కర్ లభించింది. పరిశుభత్రలు, నేర పరిశోధన అవగాహన కార్యక్రమాల ఏర్పాటు కేసుల చెదనలో ముందంజలో ఉందన్నారు. కేటగిరిలో వచ్చిన స్కోర్ అధారంగా రాష్ట్రస్థాయిలో 8వ స్థానం, జిల్లా స్థాయిలో 2వ స్థానం దక్కడం స్టేషన్ సిబ్బంది, ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉండడం వల్లనే సాధ్యమైందన్నారు.

## బైరు నరేష్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 30 ప్రభాతవార్త*



వికారాబాద్ జిల్లాలోని కొడంగల్‌లోజరిగిన ఒక సభలో హిందు దేవతలను, అయ ్యప్పను అసభ ్యకరంగా మాట్లాడి హిందు దేవతలను కించపరిచారని ఎ ి.ర్యాదులో పేర్కొనా ్నరు. ఇటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని ఇటువంటి సంఘటనలు పు నరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో అయ ్యప్ప స్వాములు ఐల శ్రీనివాస్, చిట్యాల శ్రీను, యారవ సురేష్, డివి.రమణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, గురవయ్య, కిశోర్, గజ్జల లక్ష ్మణ్ తదితరులునా ్నరు.

# గిరిజన నాయకుల ముందస్తు అరెస్ట్

*దామరచర్ల డిసెంబర్ 30 ప్రభాతవార్త*

ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి సిద్ధమైన గిరిజన నాయకులను వాడపల్లి పోలీసులు శుక్రవారం తెల్లవారుజాముననే ముందస్తు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆనంద్‌నాయక్ మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహరాజ్ పుట్టిన రోజైన ఫిబ్రవరి 15ను సెలవుదినంగా ప్రకటించాలని, గిరిజన బంధు ఏరా ్ుటు చేయాలని డిమాండ్లతో ప్రగతి భవన్ ముట్టడి చేసేందుకు రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు హైద్రాబాద్ బయలుదే రేందుకు సిద్ధమైన తమను పోలీసులు అరెస్ట్




చేయడం అనా ్యయమన్నారు. అరెస ్టులతో ఉద ్యమాన్ని ఆపలేరన్నారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. ఈ కార ్య క్రమంలో సురేష్, కత్తుల కోటేశ్వరరావు, మున్నా, నాగేష్, రాకేష్, వాను, భాస ్కర్ తదితరులునా ్నరు.

# బూరుగడ్డ దేవస్థానంలో లక్ష కుంకుమార్చన

*హెుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త*

మండలంలోని బూరుగడ ్డ గ్రామంలో వేంచేసియున్న ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో శుక్రవారం లక్షకుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. కుంకుమ, ప్రసాదాలు, అన్నదానం, సహకరించిన దాతలు వికాస తరంగిణి అధ్యక్షురాలు కొత్త కళావతి, నాగరాజు హరిప్రియ, బొగ్గవరపు రవీంద్రనాథ్, తాగూర్ నాగలక్ష్మి, కరా ్నటి సోమశేఖర్ మాలతి, కొండారెడ్డి రజిత, అనసూర్యమ్మ, దాచేపల్లి నాగలక్ష్మి, రాయపూడి మోహన్‌రావు కళావతి, నూనె యాదగిరి సుమతి, గెల్లి



రంగారావు సువర్ణ ధన ధాన్య వస్తు రూపేణా సహకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష ్మణరావు, గోవిందరెడ్డి, కామిశెట్టి స్వామి, పాండు విజయలక్ష్మి, భారతమ్మ, రమేష్, ఉపేందర్, కిరణ్, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొనా ్నరు.

# బోదకాలు నివారణకు రక్త నమూనాల సేకరణ

*మట్టంపల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త*

బోదకాలు వ్యాధి నిర్ధారణకు రాత్రిపూట రక్త నమూనాల సేకరణ నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక ్కరు బో దకాలు వ్యాధికి రక్తపూతల నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని డిప్యూటి డిఎంహెచ్‌వో నిరంజన్ అన్నారు. గురువారం మండలంలోని బక్కమంతులగూడెం గ్రామంలో మఠంపల్లి పిహెచ్‌సి సిబ్బంది బోదవ్యాధి నిర్ధారణకు రాత్రి పూట రక్త నమూనాల సేకరణ కా ర్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఈ రక్త పూతల పరీక్షలు చేయించుకోవడం వలన ఎవరికైనా బోదకాలు వ్యాధికి సంబంధించిన క్రిమి ఉన్నట్లయితే ము ందుగానే వారిని గుర్తించి వారికి మందులు అందజేయడం వలన శాశ్వతంగా బోదకాలు రాకుండా నివారించవచ్చని ప్రతి ఒక్కరు ఈ పరీక్షలు చేయించుకోవాలని, హెల్త్ సిబ్బందికి సహకరించాలని కోరారు. దోమలు



వ్యాప్తిచెందకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని, వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ఎం.అ జ య్య , సూపర్‌వైజర్ రవికుమార్, లా ్యబ్ టెక్నిషియన్లు శ్రీనివాసరెడ్డి, రమేష్, హెల్త్ అసిస్టెంట్లు రామకృష్ణ, శ్రీనివాస్, భాస ్కర్,

# తెలంగాణ తాగుబోతుల నిలయమా...

*చండూరు,30డిసెంబర్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో లిక్కర్ సేల్స్ చూస్తుంటే ఈ రాష్ట్రం తాగుబోతులకు నిలయంగా మారిందా... అనే అనుమానం రాకపోదు. తాగుబోతుల నిలయంగా తెలంగాణ రాష్ట్రాన్ని పొరుగు రాష్ట్రాలు వేలెత్తి చూపుతుండటం ,మరోవైపు కేంద్ర మంత్రులే తాగుబోతులకు పిల్ల నివ్వద్దని అంటుండటంతో ఇక్కడి యువకుల పెండ్లిల్లు ప్రశ్నార్థకంగా మారాయి. ఒక వైపు రాష్ట్రంలో బార్‌లు బరితెగిస్తుండగా , క్లబ్‌లు గబ్బు మయమవుతున్నాయి. మరోవైపు పండగలు, పుట్టినరోజు వేడుకలు , చావులు, ప్రతి కార్యాన్ని మద్యంతో చేసుకోవడం దురదృష్టకరం. యువత తమ సంపాదనంతా తాగుడుకు వెచ్చిస్తుండటంతో ఆర్థికంగా, శారీరకంగా నష్టపోవడమే కాకుండా మద్యానికి బానిసలై అక్రమాలకు పాల్పడుతూ వక్రమార్గంలో నడుస్తుండటం ఆవేధన కలిగించే విషయం. ప్రజలు మద్యం బానిసలు కాకుండా రక్షించాల్సి న ప్రభుత్వమే మద్యం షాపులను పట్టుగొడుగుల్లా పెంచుతూ ప్రజలకు మద్యాన్ని మరింత చేరువ చేస్తుండటం విచారకరం. దీనికి తోడు మద్యం సేవించిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడమే కాకుండా ఫైన్‌లు వేస్తూ ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యంగా బలహీన పరుస్తుండటంపట్ల ప్రభుత్వంపై సర్వదా విమర్శలు వ్యక్తం అవుతూ ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలు మద్యం బారిన పడకుండా కటుంబాలను రక్షించాల్సి న బాధ్యత తీసుకోవాలని మేధావివర్గం అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు30 ప్రభాతవార్త :*

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ అల్లె రాఘవేందర్ శుక్రవారం తెలిపారు. ఇతరుల మనోభావాలు దెబ్బతీయకుండా ఆకతాయి పనులకు పాల్పడకుండా ఉండాలన్నారు. మద్యం దుకాణాలకు రాష్ట్ర ప్రభుత్వం సమయపాలన సడలించడం జరిగిందన్నారు. అదేవిధంగా డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహిస్తామని, మద్యం మత్తులో ఎవరైనా వాహనాలు నడిపితే అదుపులోకి తీసుకుని జరిమానా వేయడంతోపాటు వాహనాలనుసీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని పేర్కొన్నారు. అక్రమ సిట్టింగ్‌లు ఆరుబయట మద్యంసేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బందులకు గురిచేసే వారిపై మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. బాణాసంచా కాల్చడం, డీజే సౌండ్స్ ఏర్పాటు చేయడం, రోడ్డుపై కేక్‌కట్ చేయడం



విరుద్ధమన్నారు. నిబంధ ్నలు అతిక్రమిస్తే చట్టపరంగా కేసుం ్మోదు చేస్తామని హెచ్చరి ంచారు. ముఖ్యంగా యువతపై కేసులు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని యువత శాంతియుత వతావరణంలో వేడుకలు నిర్వహించు కోవాలని సీఐ తెలిపారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మట్టంపల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ని ర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలోపాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్య నిర్వహణ అధి కారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచా ర్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సి ంహమూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు గుత్తా అమిత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

*నల్లగొండ కల్చరల్, 30డిసెంబర్, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నేడు జిల్లాలో వేడుకలు జరుగనున్నాయి. ఉదయం 7గంటలకు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలో అభిమానులమధ్య కేక్ కటింగ్ , ఉదయం 9గంటలకు నల్లగొండ క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిభిరం, అనంతరం పట్టణంలోని లెప్రసీ హెల్త్ కేర్ సెంటర్ అన్నదాన కార్యక్రమం, ఆతరువాత స్థానిక క్యాంపు కార్యాలయంలో భోజనానంతరం చిట్యాల మండలంలోని తమ స్వగృహమైన ఉరుమడ్ల గ్రామంలో మక్కలు నాటే కార్యక్రమంతో పాటు కేక్‌కటింగ్ అనంతరం 3గంటలకు చౌటుప్పల్‌లోని అమ్మనాన్న అనాథ ఆశ్రమంలో వేడుకలు నిర్వహించనున్నారు. కాగా గత 20రోజులుగా నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో పోలీస్ దేహదారుఢ్య పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు అమిత్‌రెడ్డి అల్పాహారం అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాగా అమిత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలలో గుత్త అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ కమిటి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# సమీక్ష సమావేశం

*కేతేపల్లి,30డిసెంబర్,ప్రభాతవార్త:*



మండలంలోని గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులపై శుక్రవారం స్తానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిఎల్‌పివో కె. లక్ష్మీనారాయణ మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపిడివో రమేష్ దీన్‌దయాల్, ఎంపివో బాగ్యవతి, ఉద్యోగులు , సిబ్బంది పాల్గొన్నారు.

# క్షణికావేశంలో వివాహిత ఆత్మహత్య

*మిర్యాలగూడక్రైం,30డిసెంబర్ ,ప్రభాతవార్త:*



భార్యాభర్తల మద్య చిన్న ఘర్షణ కారణంగా భ్యా ఆత్మహత్య చేసుకున్న సంఘటన మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో జరిగింది. దీనికి సంబంధించి వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇందిరమ్మ కాలనీకి చెందిన శివరామకృష్ణ ,యామిని దంపతులు శుక్రవారం సాయంత్రం ఘర్షణ పడటంతో యామిని(30) క్షణిక ఆవేశంలో ప్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కాగా మృతురాలి భర్త శివరామ కృష్ణకు చెందిన బైక్ ఐలాపురం సాగర్ ఎడమ కాలువ వద్ద కనిపించడంతో పోలీసులు రామకృష్ణ కాలువలో దూకినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. యామిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# మున్సిపల్ సమావేశం వాయిదా

*కోదాడ రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



మున్సిపాలిటీ సాధారణ సమావేశం శుక్రవారం నాటకీయ పరిణామాల మధ్య వాయిదా పడింది. మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని అధికారులు సభ్యులకు ఎజెండా పంపిణీ చేశారు. గత కొంత కాలంగా మున్సిపల్ వ్యవహారాలలో పొసగకుండా ఉన్న ఎమ్మెల్యే, చైర్‌పర్సన్‌లు ఇరువురు ఈ సమావేశానికి హాజరు కావడం విశేషం. సమావేశంలో ఇటీవల నియామకం చేసిన పారిశుద్య కార్మికుల వేతనాలు అంశంపై చర్చ జరపాలని కొందరు అధికారపక్ష సభ్యులు పట్టుబట్టారు. అయితే ఆ అంశంపై ఎజెండాలో లేదని, దీనిపై తరువాత చర్చ చేస్తామని చైర్‌పర్సన్ చెప్పినా వినకపోవడంతో ఆమె గంటసేపు సమావేశాన్ని వాయిదా వేసి సమావేశం నుండి బయటకు వెళ్లారు. ఆ సమయంలోనే కొందరు సభ్యులు తనను వ్యక్తిగతంగా ధూషించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఆ సమయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమావేశ మందిరంలోనే ఉన్నారు. గంట తరువాత మరోసారి సమావేశాన్ని ప్రారంభించగా మరలా అదే అంశంపై చర్చ జరపాలని పట్టుబట్టడంతో సమావేశం ఎలాంటి చర్చలు లేకుండానే వాయిదా పడింది. కాగా ఈ విషయంపై స్పందించిన చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికుల వేతనాలు ఇచ్చే విషయంపై తాము వ్యతిరేకం కాదని, ఎజెండా లేని ఈ అంశాన్ని తరువాత చర్చించాలని తను చెప్పినా సభ్యులు సమావేశం జరగకుండా అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సమావేశం ఎజెండాను చైర్‌పర్సన్ తనకు ఇష్టం వచ్చినట్లు పనులు ప్రతిపాదించారని, దీనిని తాము వ్యతిరేకించాలని, ముఖ్యమైన కార్మికుల వేతనాలు విషయంపై చర్చ జరిపి వాటిని ఇవ్వాలని తాము కోరినా చైర్‌పర్సన్ పట్టించుకోకుండా వాయిదా వేశారని పలువురు అధికార పార్టీ సభ్యులు తెలిపారు. ఈ నేపధ్యంలో నాటకీయ పరిణామాల మధ్య మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా పడింది.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

*నడిగూడెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెం 8, 9 వార్డులలో శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్ ప్రారంభించారు. నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివృద్ధి నిధుల నుండి రూ. 5 లక్షలు కేటాయించగా పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నసీమా, వార్డు సభ్యులు లతీఫ్‌బాబు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, మం ండల కార్యదర్శి ఏపూరి సుధీర్, నాయకులు దున్నా శ్రీనివాస్, కత్తి విజయ్, క్రాంతికుమార్, లక్ష్మమ్మ, చిలకమ్మ, మంగమ్మ, సైదమ్మ, భోనగిరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

*కోదాడ రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శు క్రవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు 2 వేల మంది విద్యార్థులతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్, నంబూరి సూర్యంలు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను, స్కాలర్‌షిప్ బకాయిలు దాదాపు 3300 కోట్లు నిధులు విడుదల చేయకపోవడంతో వలన రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్, డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ కళాశాలల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలే గద్దె దింపుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఉప ఎన్నికల మీద ఉన్న శ్రద్ద విద్యార్థుల మీద లేదన్నారు. హర్యానా, బీహార్ రాష్ట్రాల్లో ఉన్న రైతుల భాదలు కనిపిస్తున్న కెసిఆర్‌కు తెలంగాణలోని విద్యార్థుల బాదలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి దారుణంగా ఉందని, సరైన వసతులు లేవని, మెస్ చార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజురీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, అదే విధంగా ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, పిడతల శ్రీనివాసరావు, బొల్లికొండ సైదులు, చీమ మహేష్, ఉండేటి సతీష్, బోస్, నాగరాజు, మహేష్, ఏటికూరి సురేష్, పిట్టల శోభన్‌బాబు, నందిపాటి సందీప్, సవిందర్ చౌహాన్, రేవంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని వినతి

*నడిగూడెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



మండల అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు శుక్రవారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. మండల సమస్యలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మిషన్ భగీరథ, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు విషయమై తీసుకోవాల్సిన చర్యలను ఎంపిపి జ్యోతి సభ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మిషన్ భగీరథ నీరు లీకవకుండా చర్యలు తీసుకోవాలని అన్ని గ్రామాలకు నీరు సక్రమంగా చేరేలా చూడాలన్నారు.

# శబరిమల అన్నదానానికి తరలివెళ్లిన అయ్యప్ప దీక్షాపరులు

*కోదాడ టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి సత్యనారాయణ, ఆర్గనైజర్ జగిని ప్రసాద్ 18వ పడి సందర్భంగడా జనవరి 1 నుండి మూడు రోజుల పాటు శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానంలో అన న్నదానం జరపనున్నట్లు తెలిపారు. కాగా శుక్రవారం కోదాడ నుండి వాహనంలో 18 కి వ్రంటాళ్ల బియ్యం సరిపడా కిరాణ సరుకులతో అన్నప్రసాద వితరణ కొరకు శబరిమలకు కోదాడ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి తరలివెళ్లారు. మూడు రోజుల పాటు జరిపే అన్నదాన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు గురుసా వ్మి ఓరుగంటి వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చంటి, సన్నిధానం అన్నదాన నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, అయ్యప్ప భక్త బృందం స్వాములు తదితరులు తరలివెళ్లారు.

# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*కోదాడ టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



జనవరి 1న జరగబోవు కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దేగ శ్రీధర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డు, భవాని నగర్, గోపిరెడ్డినగర్‌లో ఆహ్వాన పత్రికలను పంచుతూ ప్రచారం చేపట్టారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జాతీయ రహదారి పక్కన కొమరబండలో గల రాజీవ్ ప్రాంగణంలో జనవరి 1న నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల ఆధ్వర్యంలో జరగబోవు కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కోదాడ నియోజకవర్గంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగిందన్నారు. నేటి పాలకులు అభివృద్ధిని విస్మరించి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేసు_న్నారన్నారు. ఈ కార్యక్రమంలో కంబాల నరేష్, కాసర్ల శ్రీనివాసరావు, లంకెల నిరంజన్‌రెడ్డి, భాగ్యరాజ్, చింటు, అరవింద్, శివరాంనాయుడు, యగ్నేష్, సందీప్, సింగం శ్రీనివాస్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# వెంకట రామనర్సిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

*మునగాల, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు ఆరె వెంకటరామనర్సిరెడ్డి మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆయన పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కృషి చేశాడన్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీ వాళ్లు ఎన్ని ఇబ్బందులు పెట్టినా పార్టీకి కట్టుబడి నిలబడ్డాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, ఎలకా నరేందర్‌రెడ్డి, నూకమళ్ల రామకృష్ణ, ఇంద్రశేఖర్‌రెడ్డి, దాసరాజు రాధ, ముస్కుల సైదిరెడ్డి, దొంతగాని నాగరాజు, గట్టికొప్పుల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

*మునగాల, డిసెంబర్ 30 ప్రభాతవార్త*

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ లోకేష్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 31 సందర్భంగా వేడుకలు జరుపుకునే యువత ఘర్షణ వాతావరణం లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఘర్షణలు, అలజడులు సృష్టిస్తే ఉపేక్షించేది లేదన్నారు. మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు కోదాడలో ఇస్లామిక్ సదస్సు

*కోదాడ టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త*

స్థానిక దేగబాబు ఫంక్షన్ హాల్‌లో నేడు ఇస్లామిక్ జల్సా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ముఫ్తీ నాసిర్ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ప్రధాన వక్తగా జాతీయ స్థాయి ఆధ్యాత్మిక గురువు హజరత్ మౌలానా ముఫ్తీ ఉబైదుల్ల సాహెబ్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి ఆధ్యాత్మిక సదస్సుకు నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు హాజరు కావాలని కోరారు. సదస్సు అనంతరం భోజన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# సామాన్యుని చేతిలో వజ్రాయుధం సహ చట్టం

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త*

సామాన్యుని చేతిలో వజ్రాయుధం సమాచార హక్కు చట్టమని రాష్ట్ర సమాచార కమీషనర్ డాక్టర్ గుగులోతు శంకర్‌నాయక్ పేర్కొన్నారు. ఎంజి యూనివర్సిటీలో శుక్రవారం వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య చొల్లేటి గోపాల్‌రెడ్డి అధ్యక్షతన సమాచార హక్కు చట్టంపై జరిగిన సెమినార్‌లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనానికి సమాచార హక్కు చట్టం ఒక మంచి సాధనమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక పథకాలను, ఫలాలను సామాన్యులకు, నిజమైన లబ్దిదారులకు అందించడంలో చేయూతనిస్తుందని తెలియజేశారు. సహచట్టం 2005లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా సవివరంగా విద్యార్థులకు వివరించారు. ప్రజా ప్రయోజనం ఉన్న ఏ అంశాన్ని అయినా ప్రభుత్వం నుండి నిధులు పొందుతున్న ఏ సంస్థ నుండైనా సమాచారాన్ని




అభ్యర్థించవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. సమాచారాన్ని అభ్యర్థించే విధానం, అప్పీలు చేసుకునే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడంలో ప్రజలను చైతన్యపర్చడంలో విద్యార్థులు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. చట్టాలపై అవగాహనతో పాటు సామాజిక అంశాలపై అవగాహన, స్పృహ కలిగిన భాద్యతతో వ్యవహరించిన నాడే దేశం పురోగమిస్తుందని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో యువత అత్యంత కీలకమన్నారు. స్పష్టమైన లక్ష్యంతో కార్యదక్షతతో విజయపథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయచంద్రారెడ్డి, కార్యశాల డైరెక్టర్ అలువాల రవి, రిజిస్ట్రార్ తుమ్మా కృష్ణారావు, న్యాయ విభాగాధిపతి ఎన్. వెంకటేశ్వర్లు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అడ్మినిస్ట్రేటర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మున్సిపల్ కౌన్సిలర్లు

*కోదాడ టౌన్, డిసెంబర్ 30 (ప్రభాతవార్త*



కోదాడ మున్సిపల్ కౌన్సిలర్లు శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మున్సిపాలిటీలో నూతనంగా నియమించబడిన ఔట్‌సోర్సింగ్, ఒప్పంద కార్మికుల వేతనాలు చెల్లించాలని, అందుకు గాను మున్సిపాలిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ జనవరి 6వ తేదీన మున్సిపల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయిస్తానని మున్సిపల్ కౌన్సిలర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, కోట మధు, కల్లూరి పద్మజ, మేదర లలిత, గుండెల సూర్యనారాయణ, మదార్, ఖదీర్‌పాషా, కందుల చంద్రశేఖర్, కమదన చందర్‌రావు, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్, బెజవాడ శిరీష శ్రావణ్, అలవాల అపర్ణ వెంకట్, వంటిపులి రమా శ్రీనివాస్, షేక్ ఫాతిమా ఖాజామొహినుద్దీన్, అనంతారపు బ్రహ్మం, సాధిక్ తదితరులు ఉన్నారు.

# మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు త్రాగునీరు

## జడ్పిచైర్ పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్

*సూర్యాపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*

మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని జడ్పిచైర్ పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్ తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్పర్సన్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌తో కలిసి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా అన్ని గ్రామాలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రారంభించిందని కాని అన్ని గ్రామాలకు మంచినీరు అందించలేక పోతున్నామని, మిషన్ భగీరథ అధికారులు మండలాల వారీగా ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి త్రాగినీటి సరఫరాకు



చర్యలు తీసుకోవాలని సర్పంచులు, ఎంపీపీలు, జడ్పిటీసీలు అందించిన సలహాలను పాటించి పనులు పూర్తి చేయాలని చైర్పర్సన్ తెలిపారు. త్వరలోనే అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో మంచినీటి సరఫరా జరుగుతుందని చైర్పర్సన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రలను కార్పొరేట్ హస్పిట్‌లకు దీటుగా అన్ని సౌకర్యాలను ప్రజలకు అందిస్తుందని, సాధారణ ప్రసవాలలో ప్రభుత్వ మాతా శిశు కేంద్రాలు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని చైర్పర్సన్ గుర్తు చేశారు. గ్రామాలలో జరిగే అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులు అందరిని హాజరయ్యే విధంగా అధికారులు ప్రోటోకాల్ పాటించాలని చైర్పర్సన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ మాట్లాడుతూ సదరన్ క్యాంపులలో రిజెక్ట్ అయిన వారికి మరొకసారి అవకాశం లేనందున అర్హులైన వారు ఉంటే వారి వివరాలను రాష్ట్ర కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లాలని వైద్య అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో శాఖల వారీగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం నూతన సంవత్సర సందర్భంగా జడ్పిచైర్పర్సన్ కేకును కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జడ్పిసీఈఓ సురేష్, జడ్పిటీసీలు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి:ఎస్ఐ వీరబాబు

*పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్30 ప్రభాతవార్త:*



మండలంలోని ప్రజలు,యువకులు నూతన సంవత్సరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని గుడిపల్లి ఎస్ఐ వీరబాబు తెలిపారు.శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నూతన సంవత్సర వేడుకలను నిబంధనలను పాటించాలని కోరారు.యువత మద్యాం సేవించి ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని,దాని ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలిస్తే కఠిన చర్యలు తప్పవు అని అన్నారు.జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలో డీజే లాంటి వాటికి ఎలాంటి అనుమతులు లేదన్నారు.మండలంలో రాత్రి 9 గంటల సమయం నుంచి పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది,కావున ప్రజలు,యువకులు నూతన సంవత్సవం వేడుకల నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.మండలంలో ప్రజలందరికి నూతన సంవత్సరం శుభకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# మెయిన్స్‌కి అర్హత సాధించినవారికి ఉచిత కోచింగ్

*భువనగిరి టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



ఎస్సై, కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన వాళ్లకు ఉచిత కోచింగ్, వసతి కల్పిస్తామని బిజెపి రాష్ట్ర నాయకులు, గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గూడూరు నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని పిఎస్‌రెడ్డి కోచింగ్‌సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం భువనగిరి అభివృద్ధిని మర్చిపోయిందని, భువనగిరి ప్రాంతానికి ఐటి రంగాన్ని విస్తరించడానికి అనేక సౌకర్యాలు ఉన్నప్పటికీ అభివృద్ధి పర్చడంలో రాష్ట్రప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి భారతదేశం అభివృద్ధి కోసం ఇచ్చిన సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ నినాదంలో భాగంగా భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికోసం తనవంతుగా 600 మంది విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా ఎస్సై, కానిస్టేబుల్, గ్రూప్-2, గ్రూప్-4 ఉచిత కోచింగ్ ఇప్పించామని, అందులో 206 మంది విద్యార్థులు ఎస్ఐ, కానిస్టేబుల్ మెయిన్స్‌కి అర్హత సాధించారని అన్నారు. నేటి నుండి విద్యార్థులందరికీ ఉచిత కోచింతక్ష పాటు ఉచిత వసతి కల్పిస్తామని హామి ఇచ్చారు. విద్యార్థులందరూ తమకు సహకరించిన గూడూరు నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# త్వరలో పిహెచ్‌సిలో 24గంటల వైద్య సేవలు

*కొండమల్లేపల్లి,30డిసెంబర్, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో 24గంటలు వైద్యసేవలు అందుబాటులోకి రానున్నట్టు ఎంపిపి దూదిపాల రేఖ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని పిహెచ్‌సిలో వైద్య సేవలను 24గంటలు అందించడానికి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సానుకూలంగా స్పందిం చారని తెలిపారు. ప్రాథమిక ఆర్యోగ కేంద్రానికి తమ సొంత నిధులురూ. 15లక్షలతో అధునాతన మిషనరీల తోపాటు మౌలిక వసతులు కల్పించామన్నారు. 24గంటల వైద్య సేవలకు కావల్సిన నిధులు మంజూరు చేయాలని మంత్రి హరీష్‌రావును కోరగా, మంత్రి సాను కూలంగా స్పందించారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.ఇందుకు మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌లకు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి కాసర్ల



వెంకటేశ్వర్లు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు రమావత్ జగన్‌నాయక్, చిన్న అడిశర్లపల్లి ఉప సర్పంచ్ మూడావత్ మంగ్యానాయక్, యువజన నాయకులు ఎండి ఖదీర్, సేవానాయక్, నాగేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# పిజి కోర్సులలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్

*నల్లగొండ అర్బన్,30డిసెంబర్,ప్రభాతవార్త:*

నల్లగొండ పట్టణంలోఇన సిద్దార్థ పిజి కళాశాలలో 2022-23విద్యా సంవత్సరానికిగాను పిజి వివిద కోర్సులలో ప్రవేశానికి శనివారం స్పాట్ అండ్ మేనేజ్‌మెంట్ కోటా ఆడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల శ్రీనివాస్, అకాడమిక్ డైరెక్టర్ గుండెబోయిన జానయ్యలు శుక్రవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో ఉత్తీర్నులైన అభ్యర్థులు నేడు ఉదయం 11 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని వారు పేర్కొన్నారు.